నమస్తే తెలంగాణ

నిజామాబాద్

వాతావరణం
గరిష్ఠం 31.5°
కనిష్ఠం 13.9°

సోమవారం 1, జనవరి 2018 ntnews.com ntnizamabad.com పేజీలు : 20

కోటి ఆశల

కొత్త ఏడాది..

- నూతన సంవత్సరానికి స్వాగతం
- అన్నివర్గాలకు మేలు జరగాలి

వివరాలు 20లో..

కాలగర్భంలో మరో ఏడాది గడిచి పోగా.. కొంగొత్త ఆశలతో కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టాం. ఈ సంవత్సరం అందరికీ మంచి జరగాలని కోరుకుందాం.. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే ప్రభుత్వం తీపి కబురును అందించింది.వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరాను ఆదివారం అర్ధరాత్రి ప్రారంభించి చరిత్ర సృష్టించింది. విద్యార్థుల్లో పౌష్టికాహార లేమిని పారదోలేందుకు నేటినుంచి విద్యాలయాలు, హాస్టళ్లలో కొత్త మెనూను ప్రభుత్వం అమలు చేయనుంది. మరికొన్ని రోజుల్లో ఇంటింటికీ మిషన్ భగీరథ నీరందనున్నాయి. లక్కంపల్లి సెజ్‌లో చురుగ్గా పనులు సాగుతుండగా.. జిల్లాను సస్యశ్యామలం చేయడానికి ఎస్సారెస్పీ పునర్జీవ పనులు జెట్ స్పీడ్‌తో కొనసాగుతున్నాయి. డబుల్ బెడ్‌రూం ఇండ్లు పేదల ఆత్మగౌరవాన్ని నిలపనున్నాయి. అభివృద్ధి పరుగులు తీయగా.. అర్హులకు సంక్షేమ ఫలాలు అందగా.. కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరి మంచి జరగాలని ఆక్షాంక్షిద్దాం..

-నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి



పవర్ ఫుల్

- వ్యవసాయానికి 24గంటల కరెంటు సరఫరా
- అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన వైనం

3లో..



ఫుల్ జోష్..

జిల్లాలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జోష్‌గా సాగాయి. పిల్లల నుంచి పెద్దల వరకు.. ముఖ్యంగా కుర్రకారు అట్టహాసంగా వేడుకలు నిర్వహించుకున్నారు. పాటలపై స్టెప్పులు వేస్తూ.. కేరింతలు కొడుతూ సందడి చేశారు. జిలావ్యాప్తంగా హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, వైన్స్‌షాప్‌లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. పలు హోటళ్లలో ఆఫర్లు ప్రకటించారు. నగరంలోని కాకతీయ కళాశాలలో న్యూ ఇయర్ వేడుకలు గ్రాండ్‌గా నిర్వహించుకున్నారు. విద్యార్థులు స్టెప్పులు వేస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. జిల్లా అంతటా అర్ధరాత్రి వరకు సందడి కనిపించింది. యువత పార్టీల్లో మునిగి తేలారు.

20లో..

ఆర్గొండలో ఎలుగుబంటి సంచారం

రాజంపేట్ : మండలంలోని ఆర్గొండ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున గ్రామ శివారులోని వ్యవసాయ భూముల వద్దకు కొందరు రైతులు వెళ్తుండగా అటవీ ప్రాంతంలోని నేరేడు చెట్టుపై కనిపించిందని తెలిపారు. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు.

ప్రమాదవశాత్తు వ్యాన్ బోల్తా



బోల్తాపడ్డ వ్యాన్

నాగిరెడ్డిపేట: మండల కేంద్రానికి సమీపంలో శనివారం రాత్రి ఆర్అండ్ బీ రోడ్డు పక్కన బొలెరో వ్యాన్ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. గోపాల్‌పేట నుంచి వెంకంపల్లి గ్రామానికి వెళ్తున్న వ్యాన్ ముందర భాగంలోని ఒక చక్రం సరిగా పనిచేయకపోవడంతో కుడి వైపు తిరిగి రోడ్డు పక్కన బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ యాదగిరి ప్రాణాలతో బయట పడ్డాడని గ్రామస్తులు తెలిపారు.

గ్రామస్తులు కలిసికట్టుగా ఉండాలి



బాణాపూర్ గ్రామంలో పల్లె నిద్ర చేస్తున్న పోలీసులు

లింగంపేట: గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉండాలని ఏఎస్సై బన్సి సూచించారు. మండలంలోని బాణాపూర్ గ్రామంలో శనివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్తులు అందరూ ఎకతాటిపై ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు మధ్యాహ్నం సమయంలో గ్రామంలో సంచరించి రాత్రి పూట దొంగతనాలకు పాల్పడుతున్నారని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానస్పదంగా తిరిగే వ్యక్తులపై తమకు సమాచారం అందించాలన్నారు. తక్కువ ధరకు బంగారం ఇస్తామని చెప్పి నకిలీ బంగారాన్ని అంటగడుతున్నారని మోసపోకూడదని మహిళలకు అవగాహనకు కల్పించారు. బ్యాంకుల నుంచి మాట్లాడుతున్నామని ఆధార్ కార్డు నంబర్, ఏటీఎం పిన్ చెప్పాలని కాల్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లో వివరాలు చెప్పవద్దన్నారు. మహిళలు, విద్యార్థినులను వేధించే వ్యక్తులను పట్టుకునేందుకు పోలీస్‌శాఖ ప్రత్యేకంగా షీ టీములు ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో సర్పంచి కళ సుజాత రాం, పోలీసు సిబ్బంది శ్యాం, సాయిలుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

వర్ని: మండలంలోని మోస్రా గ్రామానికి చెందిన వ్యక్తి నిజాంసాగర్ ప్రధాన కాలువలో పడి మృతిచెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఏఎస్సై రజాక్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మోస్రా గ్రామానికి చెందిన అరవింద్ రెడ్డి (37) శనివారం ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడం, సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు ఆదివారం మధ్యాహ్నం చింతకుంట గ్రామపరిధిలో నిజాంసాగర్ ప్రధాన కాలువ వద్ద ద్విచక్ర వాహనం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో గాలింపు చర్యలు చేపట్టగా అలీసాగర్ వద్ద నీటిలో తేలిన మృతదేహాన్ని గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

'పారాషూట్స్' కనిపిస్తే సమాచారం అందించాలి

కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్తికేయ శర్మ



కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్తికేయ

నిజామాబాద్ క్రైం : జిల్లాలో ఎక్కడైనా పారాషూట్స్ కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్తికేయ శర్మ ఒక ప్రకటనలో కోరారు. టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ పేరుతో ఇండియన్ స్పేస్ రిసోర్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో గాలిలో తేలే బెలూన్ ఫ్లైట్స్ (పారాషూట్స్) వాడకం కోసం రిసెర్చ్ ప్రారంభించారని తెలిపారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ప్రయోగాత్మకంగా పారాషూట్స్‌ను వదులుతున్నారని తెలిపారు. 15 నవంబర్ 2017 నుంచి ఏప్రిల్ 30 2018 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. హైడ్రోజన్ గ్యాస్‌తో నింపిన బెలూన్ ఫ్లైట్స్ (పారాషూట్స్) ఉదయం 6.30 గంటలకు లేదా రాత్రి 8 గంటల సమయంలో వాటిని వదులుతారని పేర్కొన్నారు. ఈ పారాషూట్స్ హైదరాబాద్‌లో పారంభించిన తర్వాత గాలిలో 30 నుంచి 42 కి.మీ. ఎత్తు వరకు, 200 నుంచి 350 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణిస్తాయని వివరించారు. వీటికి 20 నుంచి 40 మీటర్ల పొడవుతో తాడ్లు ఉంటాయని, ఇవి భూమి మీదకు దిగే ముందు నెమ్మదిగా దిగుతాయని పేర్కొన్నారు. ఈ పారాషూట్స్ నిజామాబాద్ జిల్లాలో దిగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ పేర్కొన్నారు. మీ చుట్టుపక్కల ఎక్కడైనా భూమి మీద దిగిన వాటిని ముట్టవద్దని సూచించారు. పారాషూట్స్‌కు సంబంధించిన పరికరాలు చాలా సున్నితమైనవి, విలువైనవని తెలిపారు. పారాషూట్స్ ఎక్కడైనా కనిపిస్తే దగ్గరలోని పోలీస్‌స్టేషన్, పోస్టాఫీసు లేదా జిల్లా స్థాయి అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని కోరారు.

పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో షీ టీములు

- **డిసెంబర్‌లో జిల్లా వ్యాప్తంగా 12 సంఘటనలు**
- **5 కేసులు నమోదు 24 మంది పట్టివేత.. 19 మందికి కౌన్సెలింగ్**
- **పోలీస్ కమిషనర్ కార్తికేయ శర్మ**

నిజామాబాద్ క్రైం : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్తికేయ శర్మ పర్యవేక్షణలో పునః ప్రారంభమైన షీ టీం బృందాలు ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారితో పాటు మహిళలను వేధిస్తున్న పోకిరీల భరతం పడుతున్నట్లు సీపీ ఒక ప్రకటనలో వెల్లడించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్‌ల పరిధిలో ఈ టీములు విస్తృతంగా నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఆకతాయిలను పట్టుకొని వారిపై కేసులు నమోదు చేయడం, కౌన్సెలింగ్ నిర్వహించడం చేస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు నమోదైన కేసుల వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలో 5 సంఘటనలు చోటు చేసుకోగా ఇందులో తొమ్మిది మంది ఈవ్ టీజర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇందులో 5 కేసులు నమోదు చేసి మిగతా నలుగురికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఆర్మూర్ డివిజన్ పరిధిలో 6 ఈవ్ టీజింగ్ సంఘటనలు చోటు చేసుకోగా 14 మంది పోకిరీలను అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ ఇచ్చారు. బోధన్ డివిజన్ పరిధిలో ఒక సంఘటన చోటు చేసుకోగా ఒక ఆకతాయిని అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళలకు ఆకతాయిల నుంచి వేధింపులు ఎదురైనట్లు 94906 18029 నంబర్‌కు వాట్సప్ మెసేజ్ చేయడం లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. షీ టీము బృందాలు వెంటనే స్పందిస్తామని పేర్కొన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

'108' అంబులెన్స్‌లో ప్రసవం



కుటుంబీకులకు శిశువును అప్పగిస్తున్న దృశ్యం

శక్కర్‌నగర్ : బోధన్ మండలం సాలూరా గ్రామానికి చెందిన వసీమా బేగం అనే గర్భిణి శుక్రవారం రాత్రి బోధన్‌కు చెందిన '108' అంబులెన్స్‌లో ఆడశిశువుకు జన్మనిచ్చింది. వసీమా బేగానికి శుక్రవారం రాత్రి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో కుటుంబీకులు బోధన్ '108' అంబులెన్స్‌కు సమాచారం అందించారు. దీంతో '108' అంబులెన్స్ గర్భిణిని బోధన్ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా సాలూరా గ్రామం దాటగానే పురిటినొప్పులు ఎక్కువ కావడంతో '108' కు చెందిన ఈఎంటీ లక్ష్మణ్ కుటుంబీకుల సహాయంతో కాన్పు నిర్వహించారు. పుట్టిన ఆడశిశువును కుటుంబీకులకు అప్పగించారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు. అనంతరం వారిని బోధన్ ప్రభుత్వ దవాఖానలో చేర్పించారు. ఈ సందర్భంగా వసీమా కుటుంబసభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈఎంటీతో పాటు పైలట్ శ్రీనివాస్ ఉన్నారు.

కడుపునొప్పి భరించలేక యువతి ఆత్మహత్య



పుట్ట మమత

మాక్లూర్ : కడుపునొప్పి భరించలేక యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై రామునాయుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గొట్టుముక్కల గ్రామానికి చెందిన పుట్టలక్ష్మి (సర్పంచి) కూతురు పుట్ట మమత (18) అనే యువతి కడుపునొప్పి భరించలేక ఆదివారం ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గదికి గడియ పెట్టుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇంట్లో నుంచి పొగలు రావడంతో చుట్టుపక్కల వారు గమనించి తలుపులు పగులకొట్టి చూడగా అప్పటికే ఆమె శరీరం పూర్తిగా కలిపోయి అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మమత తండ్రి పుట్ట నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై వివరించారు.

అక్రమంగా తరలిస్తున్న కిరోసిన్ పట్టివేత

• వాహనంతో పాటు కిరోసిన్ సీజ్ • ఒకరి అరెస్ట్



నిందితున్ని చూపిస్తున్న పోలీసులు

శక్కర్‌నగర్ : కిరోసిన్‌ను అక్రమంగా తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు బోధన్ పట్టణ శివారులోని నాగన్‌పల్లి వంతెన వద్ద ఆదివారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టారు. అక్రమంగా తరలిస్తున్న కిరోసిన్ వాహనాన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నాగన్‌పల్లి వంతెన వద్ద ఓ వాహనంలో బ్యారల్లలో సుమారు రెండు వేల లీటర్ల కిరోసిన్‌ను మహారాష్ట్ర నుంచి బోధన్ ప్రాంతానికి తరలిస్తుండగా పట్టుకున్నట్లు పట్టణ ఎస్‌హెచ్‌వో జి.వెంకటేశ్వర్లు తెలిపారు. కిరోసిన్‌ను తరలించిన వ్యక్తిని బిలోలీలోని దేశ్‌ముఖ్‌నగర్ ప్రాంతానికి చెందిన అజీం మీర్జాగా గుర్తించారు. సదరు వ్యక్తికి చెందిన వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున వాహనం సీజ్ చేసి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు శశిభూషన్, వసంతల సమక్షంలో పంచనామా నిర్వహించినట్లు సీఐ వెల్లడించారు. కిరోసిన్ విలువ సుమారు 80 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. అజీం మీర్జాను అరెస్ట్ చేశామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో వివరించారు. సమాచారం అందిన వెంటనే స్పందించి వాహనాన్ని పట్టుకున్న ఐడీ కానిస్టేబుల్ వంశీని, సిబ్బందిని సీఐ వెంకటేశ్వర్లు అభినందించారు.

నయా సాల్..
కొత్త మెనూ

- కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకులాల్లో నేటి నుంచి కొత్త మెనూ
- ఐదు సార్లు చికెన్.. రెండు సార్లు మటన్
- ఉదయం బూస్ట్.. సాయంత్రం స్నాక్స్
- విద్యార్థులకు అందనున్న మరింత పౌష్టికాహారం
- కామన్ విధానం అమలు


కోటగిరిలో కొత్తగా ప్రారంభమైన కేజీబీవీ పాఠశాల

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ, కోటగిరి : నెలలో ఐదుసార్లు చికెన్, రెండు సార్లు మటన్, ఉదయం బూస్ట్ లేదా హార్లిక్స్, సాయంత్రం స్నాక్స్, వారంలో నాలుగు రోజులు గుడ్లు, ఆరు రోజులు అరటిపండ్లు... ఇదంతా ఏదో కార్పొరేట్ విద్యాసంస్థలో అమలు చేస్తున్న మెనూ కాదు. నేటి నుంచి పలు హాస్టళ్లలో అమలు కాబోతున్న మెనూ లిస్టు ఇది. పాఠశాల విద్యాశాఖ పరిధిలోని విద్యాసంస్థల్లో జనవరి 1నుంచి కామన్ మెనూ అమలు కానుంది. దీంతో కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకుల విద్యా సొసైటీ సంస్థల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందనుంది. ప్రస్తుతం అమలు చేయనున్న మెనూను పాఠశాల విద్యా కమిషనర్ కిషన్ విడుదల చేశారు. కొత్త మెనూ ప్రకారం భోజనం వండి వార్చాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకుల విద్యా సొసైటీ సంస్థల్లో కొత్త మెనూ అమలుకు కసరత్తు ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వం కేజీ టూ పీజీ ఉచిత విద్యను అమలు చేసేందుకు చేస్తున్న కసరత్తులో భాగంగా విద్యార్థులకు ఈ మెనూను అమలు చేస్తున్నారు. ఇప్పటికే గురుకుల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం... పాఠశాల విద్యాశాఖ పరిధిలోని వసతి గృహసంస్థలపై దృష్టి సారించడంతో కొత్త మెనూను తీసుకు వస్తున్నారు.

మెనూలో...

నెలలో 1,3, 5 ఆదివారాలు (మధ్యాహ్నం), 2,4 బుధవారాలు రాత్రిపూట చికెన్ అందించాలి. నెలలో 2,4వ ఆదివారాలు మధ్యాహ్నం మటన్ అందించాలి. వారంలో ఆరు రోజులు (బుధ, ఆది, శనివారాలు మినహా). శనివారాలు సాయంత్రం వరుసగా గులాబ్‌జామ్, సేమియా, రవ్వకేసరి, ఫ్రూట్‌సలాడ్ అందించాలి. ప్రతిరోజు ఉదయం బూస్ట్, బోన్ విటా, హార్లిక్స్, రాగిమాల్ట్ (22 రోజులు) అందించాలి. మధ్యాహ్న భోజనంతో వివిధ కూరగాయలు, పప్పుతో పాటు పెరుగు, నెయ్యి, రసం తప్పనిసరిగా అందించాలి. సాయంత్రం ఉడకబెట్టిన బఠానీ, పెసర్లు, అటుకుల మిక్చర్, స్వీట్‌కార్న్, పల్లి పట్టి, నువ్వుల పట్టితో పాటు టీ అందించాలి.

జిల్లాలో ఇదీ పరిస్థితి...

కొత్త విద్యా సంవత్సరంలో ఒక్కో విద్యార్థి భోజనానికి సుమారు రూ. 33.33 ఖర్చు చేయనున్నారు. తద్వారా పాఠశాల విద్యాశాఖ పరిధిలో వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ విద్యాసంస్థల కంటే మంచి భోజనం లభించనుంది. జిల్లాలో 25 కస్తూర్బాలు, 10 మాడల్ స్కూల్స్, 3 గురుకుల విద్యాసొసైటీ సంస్థల పాఠశాలలు ఉన్నాయి. పాఠశాల విద్యాశాఖ సంచాలకుడి ఆదేశాలతో కేజీబీవీల్లో చదువుతున్న సుమారు 3,900 మందికి, టీఎస్ఆర్ఈఐఎస్ గురుకులాల్లో చదువుతున్న 1200మందికి, మోడల్ స్కూల్స్‌లో చదువుతున్న 4,000 మంది బాలికలకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ విద్యాసంస్థలలో మంచి మెనూ అమలు అవుతుండడంతో విద్యార్థులు వసతి గృహాలను వదిలిపోరని చెప్పవచ్చు. పండుగలు, సెలవులు వచ్చినా విద్యార్థులు ఇంటికి వెళ్లేకంటే తమకు కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకుల విద్యా సొసైటీ సంస్థల పాఠశాలలు బాగుంటాయని చెబుతారనడంలో సందేహం లేదు.

విద్యార్థినులకు నిత్యావసర కిట్లు..

జిల్లాలోని కేజీబీవీ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినులకు నిత్యావసర కిట్లను అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వారికి నిత్యం అవసరమయ్యే సబ్బులు, ఆయిల్, బొట్టు, దువ్వెన, పౌడర్ తదితర కాస్మోటిక్ వస్తువులను అందించనున్నారు. వీటితో పాటు శానిటరీ న్యాప్‌కిన్స్ కిట్లను ఈనెల నుంచి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 15రకాల వసతులు కలిగిన ఈ కిట్లను ఆయా కస్తూర్బా విద్యాలయాల్లో చదువుతున్న బాలికలకు ఇవ్వనున్నారు. మూడు నెలలకు సరిపడే ఈ కిట్ల విలువ రూ. 299తో కొనుగోలు చేసినట్లు సమాచారం. జనవరి 26లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. ఇప్పటి వరకు విద్యార్థినులకు నిత్యావసర వస్తువుల కోసం నెలకు రూ. 100 చొప్పున చెల్లించేవారు. కొన్నిచోట్ల ఆ డబ్బులను విద్యార్థినులకు అందించకుండా ప్రిన్సిపాళ్లు, స్పెషల్ అఫీసర్లు కాజేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థినులకు మేలు జరగనుంది.

మరింత పౌష్టికరమైన భోజనం..



ప్రస్తుతం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో మరింత పౌష్టికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించే అవకాశాలు ఉన్నాయి. సోమవారం నుంచి కొత్త మెనూ అమలుకానుంది. మెనూ ప్రకారం కేజీబీవీల్లో విద్యార్థినులకు భోజనం పెడతాం. కొత్తగా నెయ్యి, మటన్, పండ్లు అందిస్తాం.

- దాసరి స్వర్ణలత, ఆర్వీఎం సెక్టోరియల్ అధికారి, నిజామాబాద్

నేటినుంచి కొత్త మెనూ అమలు..



పాఠశాల విద్యాశాఖ పరిధిలోని కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకుల విద్యా సొసైటీ సంస్థల పాఠశాలల్లో సోమవారం నుంచి నుంచి కొత్త మెనూ అమలు అవుతుంది. పాఠశాల విద్యాశాఖ సంచాలకుడి ఉత్తర్వులను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం అందనుంది. ప్రభుత్వ ఆదేశాల అమలు విషయంలో రాజీ పడేది లేదు. త్వరలో అన్ని పాఠశాలల్లో మెనూ అమలుపై తనిఖీలు చేస్తాం.

-నాంపల్లి రాజేశ్, డీఈవో

సంతోషంగా ఉంది..



ప్రభుత్వం మా కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది. ఉచిత చదువుతో పాటు పౌష్టికాహారం పెడుతున్నది. కొత్త సంవత్సరం కానుకగా కేజీబీవీ విద్యార్థులకు మటన్, చికెన్, నెయ్యితో భోజనం పెట్టాలని నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉంది. బాగా చదువుకుంటాం.

-ఎం. సుశీల, పదో తరగతి



- వ్యవసాయానికి 24గంటల కరెంటు సరఫరా
- అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన వైనం
- జిల్లాలో మూడు రోజుల క్రితమే ట్రయల్ రన్
- జిల్లావ్యాప్తంగా రైతాంగానికి ఉచిత కరెంటు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

పవర్ ఫుల్



నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: ఇప్పటి వరకు గృహాలకు, వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలకు మాత్రమే పరిమితమైన 24గంటల కరెంటును రైతాంగానికి అందించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జనవరి 1నుంచి రైతులకు 24గంటల పాటు కరెంటును అందించేందుకు ఆదివారం రాత్రే ఈ పథకాన్ని ప్రారంభించింది. జిల్లాలో 27 మండలాల్లో రైతాంగానికి 24 గంటల కరెంటు సరఫరాకు విద్యుత్‌శాఖ ఏర్పాట్లు చేసింది. జూన్‌లోనే పట్టపగలు 9గంటల కరెంటు జిల్లా వేదికైన విషయం తెలిసిందే. జిల్లాలోని లక్షా 43వేల వ్యవసాయ కనెక్షన్లకు కరెంటు సరఫరాను రెండు కేటగిరీల్లో అమలు చేశారు. ఇప్పుడు 24గంటల కరెంటుకు మూడు రోజుల ముందుగానే గత నెల 29న ట్రయల్‌రన్‌ను జిల్లాలో ప్రారంభించి సక్సెస్ అయ్యారు. అదే ఊపుతో ఆదివారం అర్ధరాత్రి నుంచి నిరంతర కరెంటు సరఫరాకు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో కేటగిరీ-1 కింద 3లక్షల విద్యుత్ కనెక్షన్లు గృహావసరాల కింద ఉన్నాయి. కేటగిరీ-2 కింద ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలు, షాపు లు, దుకాణాలు ఉన్నాయి. కేటగిరీ-5లో వ్యవసాయ కనెక్షన్లు ఉండగా.. కేటగిరీ-3లో 65 పరిశ్రమల కనెక్షన్లు ఉన్నాయి. జిల్లాలో సాధారణంగా అన్ సీజన్‌లో నిత్యం 11మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగమయ్యేది. ఇప్పుడు 12గంటల విద్యుత్ సరఫరా ద్వారా 15 నుంచి 17 మిలియన్ యూనిట్ల కరెంటు ఖర్చవుతుందని అధికారు లు అంచనా వేస్తున్నారు. ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ రైతులకు నిరంతర కరెంటు సరఫరాకు ప్రభుత్వం రూ. 6.50 పైసలకు కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నది. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని ఎన్‌పీడీసీఎల్ కొంత కాలంగా రైతులను ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని విజ్ఞప్తి చేస్తుంది. ఇప్పటికే విద్యుత్‌శాఖ పక్షాన నిరంతర కరెంటుకు సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త లైన్‌ల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేశారు. విజయవంతంగా ట్రయల్‌రన్ నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి నిరంతర కరెంటు సరఫరా ఇండ్లకు, దుకాణాలకు, ఆఫీసులకు, పరిశ్రమలతో పాటు లిఫ్టులకు ఇప్పుడు వ్యవసాయానికి అందనుంది. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి పేదలైన రైతులకు అందాలంటే .. రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించుకుంటే మంచిదని సర్కిల్ ఎస్ఈ ప్రభాకర్ తెలిపారు. 24గంటల పాటు మోటార్లు నడిస్తే భూగర్భజలాలు అడుగంటి పోవడంతో పాటు విద్యుత్ వృథాతో పాటు ట్రాన్స్‌ఫార్మర్‌పై సైతం ప్రభావం చూపుతుందన్నారు. సాధారణ స్విచ్చుల ద్వారా పంపుసెట్లను నిలిపివేస్తే సమయం, కాలంతో పాటు వ్యయం తగ్గుతుందన్నారు.



అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తా







రాజేశ్‌కు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే, ఇందల్వాయి సంఘ సభ్యులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే, జక్రాన్‌పల్లివాసులకు చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ధర్పల్లి: రూరల్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని సీతాయిపేట్ గ్రామస్తులు ఎంపీపీ ఇమ్మడి గోపి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యేను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలో నిర్మించ తలపెట్టిన కల్యాణ మండపానికి నిధులందించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ.. నిధులందించడానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామాల్లోని పేద కుటుంబాల వారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. మండలంలోని చల్లగర్గె గ్రామానికి చెందిన వ్యక్తికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఎంపీపీ, గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: మండలంలోని ధర్మారం(బి) గ్రామానికి చెందిన పరస రాజేశ్‌కు సీఎం కార్యాలయం నుంచి మంజూరైన రిలీఫ్ ఫండ్ రూ.40వేల చెక్కును ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం అందజేశారు. టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శక్కరికొండ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఒడ్డం నర్సయ్య, నాయకులు పద్మారావు, సాయిలు, జగదీశ్, సతీశ్, పరశురాం ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

ఇందల్వాయి: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఇందల్వాయి మున్నూరు కాపు సంఘ సభ్యులు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు కుల సంఘానికి రూ. 3 లక్షల నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ సందర్భంగా నిధుల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను సంఘ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. సర్పంచి పాశం కుమార్, మండల అధ్యక్షుడు రమేశ్ నాయ క్, వైస్‌ఎంపీపీ ముత్యన్న, విండో చెర్మన్ మొచ్చ గోపాల్, గంగారాం, చింతలపల్లి గోపి, గ్రామస్తులు ఉన్నా రు. అదేవిధంగా మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామ టైగర్ యూత్ సంఘ భవనానికి రూ. 5 లక్షల నిధులను మంజూరు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఎల్లారెడ్డి పల్లి సర్పంచి మఠంల శేఖర్, యూత్ సభ్యులు, వార్డు సభ్యులు సాగర్, గ్రామస్తులు ఉన్నారు. మండలంలోని మల్లాపూర్, సిర్నాపల్లి, ఇందల్వాయి, అ న్సాన్‌పల్లి, నల్లవెల్లి, తిర్మన్‌పల్లి, గన్నారం గ్రామాలకు చెందిన పది మంది బాధితులకు సీఎం కార్యాలయం నుంచి మంజూరైన రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపి ణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేశ్ నాయక్, ఇందల్వాయి సర్పం చి పాశం కుమార్, ఎల్లా రెడ్డి పల్లి సర్పంచి మఠంల శేఖర్, ఇందల్వాయి విండో చెర్మ న్ మొచ్చ గోపాల్, వైస్ ఎంపీపీ ముత్యన్న, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు దాసు, రఘు, అంజయ్య, రాజేందర్, క్రాంతి, విజయ్, సాగర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: మండలంలోని జక్రాన్‌పల్లి, కలిగోట్, అర్గుల్, కొలిప్యాక్, మనోహరాబాద్ గ్రామాల బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అప్పాల పెద్ద రాజన్న, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు నట్ట భోజన్న, వైస్ ఎంపీపీ చంద్రకళ, బాలకిషన్, కొలిప్యాక్ ఎంపీటీసీ డీకొండ శ్రీనివాస్, అర్గుల్ ఎంపీటీసీ లక్ష్మినర్సు, పడకల్ ఎంపీటీసీ సుజాత, మనోహరాబాద్ సర్పంచి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

సిరికొండ: సీఎంఆర్‌ఎఫ్ నిధి అందరికీ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో మండలవాసులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట రాజన్న, నాయకులు మాలావత్ దేవీదాస్, నర్సయ్య పాల్గొన్నారు.

చిన్నారులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న కమాండెంట్

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: మండల కేంద్రంలోని మానవతా సదన్ చిన్నారులకు మోటార్ ట్రాన్స్‌పోర్ట్ గ్రూపువారు పంపిణీ చేసిన దుప్పట్లను కమాండెంట్ ఎన్వీ సాంబయ్య దంపతులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సదన్ కేర్ టేకర్ రమేశ్, అసిస్టెంట్ కమాండెంట్ కేవీ రమణ, ఆర్‌ఐలు జ్ఞానేశ్వర్, శ్రీనివాస్‌రావు, సంజీవరెడ్డి, రామకృష్ణ, ఆర్‌ఎస్సైలు పాల్గొన్నారు.

ఎస్సైకు సన్మానం



ఎస్సైని సన్మానిస్తున్న ఏసీపీ, సీఐ

నిజామాబాద్ రూరల్: రూరల్ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన సీతారాంను ఏసీపీ సుదర్శన్, రూరల్ సౌత్ జోన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్‌హెచ్‌వో శ్రీధర్ గౌడ్ ఆదివారం శాలువతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ సుదర్శన్ మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని అన్నారు. అంకిత భావంతో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందినప్పుడే వృత్తికి సార్ధకత లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు గురువప్పా, లక్ష్మయ్య, సతీశ్, ఆంజనేయులు, ఏఎస్సై నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి పొందిన ఎస్సైకు సన్మానం



ఎస్సైని సన్మానిస్తున్న బంజరా సేవా సంఘం నాయకులు

ధర్పల్లి: మండలంలోని బంజారా నాయకులు సీఐగా ఉద్యోగోన్నతి పొందిన కె.చందర్‌రాథోడ్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సైగా విధి నిర్వహణలో అంకిత భావం, నిబద్ధతతో పని చేయడం తోనే సీఐగా ఉద్యోగోన్నతి లభించిందని అన్నారు. కార్యక్రమంలో మండల బంజారా సేవా సంఘం అధ్యక్షుడు లాల్‌సింగ్‌నాయక్, నాయకులు సక్రియనాయక్, మోహన్‌నాయక్, సభావట్ శ్రీనునాయక్, గోపాల్‌నాయక్, రాయ్‌సింగ్, తండాల పెద్దలు పాల్గొన్నారు.

ముగిసిన పారిశుధ్య పక్షోత్సవాలు



ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని గుండారం గ్రామ శివారులో ఉన్న కంకర క్వారీల వద్ద గనులు, భూగర్భశాఖ ఆధ్వర్యంలో ఆదివారం పారిశుధ్య పక్షోత్సవాలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం మైనింగ్ ఏడీ సత్యానారాయణ మాట్లాడుతూ.. డిసెంబర్ 16 నుంచి 31 వరకు తమ శాఖ ఆధ్వర్యంలో పారిశుధ్య పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పారిశుధ్య నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, కంకర క్వారీల నిర్వాహకులు, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు పెంచాలి

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి వారిని పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్, ఎన్.దాసు కోరారు. మండల కేంద్రంలో సీపీఐ న్యూడెమొక్రసీ రాజకీయ శిక్షణ తరగతులను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు బాసిద్, సుంకరి శ్రీనివాస్, రాజేశ్వర్, సాయినాద్, కిషన్, రాందాస్, జేపీ గంగాధర్, రాజన్న గంగవ్వ, నడిపల్లి రాజన్న పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు అందించేందుకు చర్యలు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య

బోధన్, నమస్తే తెలంగాణ : బోధన్ పట్టణంలోని 9వ వార్డులో అర్హులందరికీ ఇండ్ల పట్టాలు అందిస్తామని, ఇందుకుగాను మున్సిపల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశామని మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో ఏళ్లకాలంగా నివాసం ఉంటున్న వారికి తమ ఇండ్లకు చెందిన పట్టాలు లేకపోవడంతో మున్సిపల్ సమావేశంలో వారికి పట్టాలు అందించేందుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం సదరు కాలనీలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ముఖ్యఅతిథిగా మాజరై మాట్లాడారు. యాభై ఏళ్లుగా 9వ వార్డులో నివాసం ఉంటున్న పలువురు తమ ఇండ్లకు చెందిన పట్టాలు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని సదరు వార్డు కౌన్సిలర్ అత్తాఉల్లాఖాన్ తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ సమస్యను గతంలో ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి, సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌లకు విన్నవించడంతో వారు కాలనీని పరిశీలించినట్లు తెలిపారు. ఈ విషయంలో మున్సిపల్ వారికే పూర్తి అధికారాలు ఉన్నట్లు తేల్చడంతో తాము ఎమ్మెల్యే మహ్మద్ షకీల్‌కు సమస్యను విన్నవించామన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పట్టాలు అందజేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ సమావేశంలో కౌన్సిలందరూ పార్టీల కతీతంగా ఏకగ్రీవంగా ఆమోదించారని తెలిపారు. తీర్మాన ప్రతిని హైదరాబాద్ మున్సిపల్‌శాఖకు పంపి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందరికీ పట్టాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మున్సిపల్ చైర్మన్‌తో పాటు వైస్‌చైర్మన్ హబీబ్‌ఖాన్, కౌన్సిలర్ అత్తాఉల్లా, రషీద్, లాయఖ్‌అలీ, రాజాగౌడ్, ధూప్‌సింగ్ తదితరులకు పూల మాలలు వేసి సన్మానించారు. తమకు పట్టాలతో పాటు, ఇండ్లు శిథిలావస్థకు చేరాయని, మరమ్మతులు, ఇళ్లు నిర్మించేందుకు రుణాలు మంజూరు చేయించాలని కోరారు. రుణాల మంజూరుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ అన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్, మెడికల్ నజీబ్‌తో పాటు కాలనీకి చెందిన పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు.

కల్దుర్కిలో ‘స్వచ్ఛభారత్’

బోధన్ రూరల్ : బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో జననీ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జననీ యూత్ సభ్యులు గ్రామంలోని లింగేశ్వర ఆలయ ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషిచేస్తామని యువకులు అన్నారు. కార్యక్రమంలో జననీ యూత్ సభ్యులు పవన్, సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, అశోక్, సతీశ్, రమేశ్, మారుతి, మన్మధ, శ్రీకాంత్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవీపేట : శివ ప్రణయ్ అనే బాలుడి మృతికి కారణమైన ఉషశ్రీ పాఠశాల యాజమాన్యంపై, సంబంధిత డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నందిపేట ఏబీవీపీ మండల బాగ్ కన్వీనర్ నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన బాలుడు స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతోనే చనిపోయాడని అన్నారు. విద్యార్థి మృతి తల్లిదండ్రులకు తీరని లోటని అన్నారు. పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు భరత్, ప్రవీణ్, అంకుశ్ తదితరలు పాల్గొన్నారు.

‘గాలికుంటు’ టీకాలను వేయించాలి


పశువులకు టీకాలు వేస్తున్న బుద్దెరాజేశ్వర్

బోధన్ రూరల్ : పశువులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బుద్దె రాజేశ్వర్ అన్నారు. బోధన్ మండలంలోని సాలూర గ్రామంలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఆదివారం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా టీకాలు అందిస్తోందని, దీనిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు కె.జి. గంగారం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంహెచ్‌పీఎస్ జిల్లా కన్వీర్‌గా లాల్‌మహ్మద్



రుద్రూర్ : మండలం అక్బర్‌నగర్‌కు చెందిన టీఆర్‌ఎస్ మండల యువజన అధ్యక్షుడు లాల్‌మహ్మద్ జిల్లా మైనారిటీ హక్కుల పోరాట సమితి కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. రాష్ట్ర కన్వీనర్ రహీం పటేల్ సమక్షంలో లాల్‌మహ్మద్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లాల్‌మహ్మద్ రహీమ్‌పటేల్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా సార్గమ్మ దేవి ఆలయ వార్షికోత్సవం


సార్గమ్మ దేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

బోధన్ రూరల్: బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలోని సార్గమ్మ దేవి ఏడో ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సార్గమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యదవ్‌రావ్, గంగాధర్, భూమయ్య, హన్మాండ్లు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి సరుకులు అందజేత



అనాథ ఆశ్రమంలో సరుకులు అందజేస్తున్న విఠల్‌గౌడ్

కోటగిరి : మండల కేంద్రంలోని అమ్మ అనాథ ఆశ్రమంలోని చిన్నారుల కోసం తెలంగాణ గీత కార్మిక సంఘం పనివారల జిల్లా కార్యదర్శి, సీపీఐ మండల కార్యదర్శి విఠల్‌గౌడ్-సువర్ణ దంపతుల కుమారుడు గుణతేజగౌడ్ 10వ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా విఠల్‌గౌడ్ మాట్లాడుతూ ఆశ్రమ పిల్లలకు అండగా ఉంటూ ఎల్లప్పుడూ తమవంతు చేయూతనిందిస్తామన్నారు. రెండు బస్తాల బియ్యం, మంచినూనె, సబ్బులు, చక్కెర తదితర సరుకులు ఆశ్రమ నిర్వాహకురాలు కుమారి పావనికి అందజేశారు. కార్యక్రమంలో గంగాప్రసాద్‌గౌడ్‌తో పాటు యువకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ముదిరాజ్ సంఘ సమావేశం

ఎడపల్లి: మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు బోధన్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆత్మెల శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బోధన్ నియోజకవర్గంలో ముదిరాజ్ సంఘాల అభివృద్ధి కార్యచరణ కోసం నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలోని వివిధ గ్రామాల ముదిరాజ్‌లతో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎడపల్లి మండల కేంద్రం నుంచి సోమవారం బైక్‌ర్యాలీ నిర్వహించి ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గంగాప్రసాద్, సంఘం ప్రతినిధులు కిషన్, నెల్లిరాజు, కొండ అశోక్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

సమావేశాలు నిర్వహించాలి

శక్కర్‌నగర్ : ప్రజాప్రతినిధులతో కలిసి సమావేశాలు నిర్వహించి, ప్రజా సమస్యలు గుర్తించాలని తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక (టీమాస్) జిల్లా కన్వీనర్ పెద్ది వెంకట్రాములు అన్నారు. బోధన్ పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీమాస్ గ్రామ సమావేశాలు నిర్వహించి, గ్రామ కమిటీల నియామకం చేయాలని సూచించారు. ఈ సమావేశాల్లో ప్రజలు, రైతులు, అన్ని కులాలు, వర్గాల వారిని భాగస్వామ్యం చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంగాధరప్ప, నాయకులు ఏశాల గంగాధర్, సుంకరి పోశెట్టి, జంగం గంగాధర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం


వేంకటేశ్వర స్వామి కల్యాణం జరిపిస్తున్న పండితులు

బోధన్, నమస్తే తెలంగాణ : బోధన్ పట్టణం అనిల్ టాకీస్ రోడ్డులోని విద్యావికాస్ జూనియర్ కళాశాలలో శనివారం రాత్రి శ్రీనివాస అలివేలి మంగ, పద్మావతి సమేత కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. వేంకటేశ్వర కల్యాణ మహోత్సవాన్ని వేద పండితుడు ప్రవీణ్ మహారాజ్, పలువురు పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. విద్యావికాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ శ్రీనివాస్, అనంతలక్ష్మి దంపతులు ఈ కల్యాణం జరిపించారు. రాత్రి 8 గంటల నుంచి 11 గంటల వరకు జరిగిన మహోత్సవంలో వందలాది మంది భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బోధన్‌లోని ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్మూర్

రూ.ఆరు కోట్లతో అభివృద్ధికి శ్రీకారం

- ఎమ్మెల్యే చొరవతో ఆర్మూర్ మున్సిపల్‌కు నిధులు
- 116 పనులకు పూర్తయిన టెండర్లు

ఆర్మూర్ టౌన్ : గత పాలకుల హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఆర్మూర్ మున్సిపల్ తెలంగాణ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పట్టాలు ఎక్కనుంది. పురపాలక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి కేటీఆర్ ప్రత్యేక నిధులు విడుదల చేశారు. గత ప్రభుత్వాల హయాంలో ప్రత్యేక నిధులంటూ మొండి చెయ్యి చూయించి ప్రజాగ్రహానికి గురైన ప్రతిపక్ష పార్టీల నాయకులు టీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులు చూసి బిక్క మొహం పెడుతున్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో 2016-17 వార్షిక సంవత్సరంలో భాగంగా ఆర్మూర్ పట్టణానికి రూ.6కోట్ల నిధులు విడుదలయ్యాయి.

136 పనులకు రూ.6 కోట్ల నిధులు

పట్టణ పరిధిలోని 23 వార్డుల్లో మురికి కాలువలు, సిమెంటు రోడ్లు నిర్మించేందుకు 136 అభివృద్ధి పనులకు రూ.6కోట్లు మంజూరయ్యాయి. 136 అభివృద్ధి పనులకు గాను టెండర్లు నిర్వహించగా 116 పనులను కాంట్రాక్టర్లు దక్కించుకున్నారు. ఇందులో సిమెంటు మురికి కాలువలు 80, సిమెంటు రోడ్లు 34, కల్వర్టులు 2 ఉన్నాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి టెండర్లు దాఖలు కాలేదు.

మట్టి రోడ్లకు, కచ్చా డ్రైనేజీలకు మహర్దశ

సువిశాలంగా విస్తరించి ఉన్న ఆర్మూర్ పట్టణంలో గత పాలకుల అలసత్వంతో అభివృద్ధి పనులు అంతగా జరగలేదు. మంత్రి కేటీఆర్ మున్సిపల్‌కు ప్రత్యేక నిధులు విడుదల చేయడంతో బల్దియా దశ తిరుగనుంది. ఆర్మూర్ మున్సిపల్‌కు రూ.6కోట్లు నిధులు విడుదల కావడం గమనార్హం. ఈ నిధులతో మట్టి రోడ్లన్నీ సిమెంటు రోడ్లుగా, కచ్చా డ్రైనేజీలు పక్కా సిమెంటు డ్రైనేజీలుగా నిర్మాణం కానున్నాయి. అగ్రిమెంట్ పూర్తయిన రెండు నెలల్లోనే పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. వారం రోజుల్లో ఎంపీ కవిత, రాష్ట్ర మంత్రులు కేటీఆర్, పోచారం తదితరులను ఆహ్వానించి రూ.6కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించేందుకు ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డి కార్యాచరణ రూపొందిస్తున్నారు.



సిమెంటు రోడ్డుగా మారనున్న జిరాయత్‌నగర్ రోడ్డు

మా గల్లీ రోడ్లు బాగుపడతాయి



మా 1300 ప్లాట్లకాలనీలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు లేవు. వర్షాకాలం వస్తే నడిచేందుకు కూడా కష్టంగా ఉంటది. మా గల్లీలో ఇప్పుడు మున్సిపల్‌కు వచ్చిన నిధులతో రోడ్లు, డ్రైనేజీలు కట్టిస్తామని చెప్పారు. ఇప్పుడు మా గల్లీ బాగు పడే అవకాశం కనిపిస్తుంది.

- ఖలీమ్, 1300 ప్లాట్లకాలనీ వాసి, ఆర్మూర్

సిరిసిల్లతో సమానంగా నిలుపుతా....



గ్రామ పంచాయతీ నుంచి మున్సిపల్‌గా మారినా అభివృద్ధి పనులు చేపట్టకపోవడం గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం. మంత్రి కేటీఆర్ కృషితోనే ఆర్మూర్‌కు రూ.6కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. మంత్రి హామీ మేరకు త్వరలో రూ.50కోట్లు నిధులు విడుదల కానున్నాయి. ఆర్మూర్‌లో అభివృద్ధి పనులు చేసి సిరిసిల్ల మున్సిపల్‌తో సమానంగా ఉంచాలనేది నా లక్ష్యం.

- ఆశన్నగారి జీవన్‌రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే

నిధులు మంజూరు చేయించుకున్నాం



గత పాలకులు బాకీ మిగిల్చిపోతే కరెంటు బకాయి కట్టలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి వివరించి ప్రభుత్వం దృష్టికి తెచ్చి బకాయి కట్టించాం. నిధులు లేక అభివృద్ధికి నోచుకోని ఆర్మూర్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని పదే పదే కోరి పట్టుబట్టి ఎమ్మెల్యే సహకారంతో రూ.6 కోట్ల నిధులు మంజూరు చేయించుకున్నాం.

- కశ్యప్ స్వాతిసింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్

నాణ్యతతో పనులు చేయిస్తాం



రూ.6 కోట్లతో 136 పనులకు టెండర్లు నిర్వహించగా 116 పనులను కాంట్రాక్టర్లు దక్కించుకున్నారు. పారదర్శకంగా ఉండేందుకు ఆన్‌లైన్ టెండర్లు నిర్వహించాం. త్వరలో కాంట్రాక్టర్లకు పనుల అగ్రిమెంట్ చేస్తాం. పనులు పక్కాగా నాణ్యతతో జరిగేలా ఇంజినీర్లు, సూపర్ వైజర్లు, ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో చర్య తీసుకుంటాం.

- పీర్‌రాజ్, మున్సిపల్ డీఈ, ఆర్మూర్

స్వచ్ఛ సర్వేక్షణ్ సక్సెస్‌కు కలిసి రావాలి



చెత్తబుట్టలపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ఆర్మూర్ టౌన్ : పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ విజయవంతానికి ప్రజలందరూ కలిసి రావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్ అన్నారు. 8, 9వ వార్డుల్లో ఆదివారం చైర్‌పర్సన్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. చెత్తను ఆరుబయట వేయకుండా మున్సిపల్ చెత్త ట్రాలీల్లో వేయాలని సూచించారు. తడి, పొడి చెత్త బుట్టలు వినియోగించే విధానంపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పూల నర్సయ్య, కో ఆప్షన్ సభ్యులు పోలమధుకర్, వన్నెల్‌దేవి రాము పాల్గొన్నారు.

విద్యుత్తు కనెక్షన్ కోసం మీసేవలో దరఖాస్తు చేసుకోవాలి

ఆర్మూర్ రూరల్ : రైతులు వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ కోసం ఇక నుంచి మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని ట్రాన్స్‌కో డీఈ సల్యానాయక్, ఏడీఈ నాయక్, ఏఈలు నటరాజ్, శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరం నుంచి దరఖాస్తులను మీసేవలో స్వీకరిస్తున్నామన్నారు. రైతులు వీఆర్వో ధ్రువీకరించిన పత్రాలతో ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్ జిరాక్సుతో మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మీసేవా రశీదును విద్యుత్తు కార్యాలయంలో సమర్పిస్తే విద్యుత్తు కనెక్షన్ ఇస్తామన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీవో బాలే శ్రీనివాస్

ఆర్మూర్ రూరల్ : పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్డీవో బాలే శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్టీయూ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌లో ఉద్యోగులకు సంబంధించిన కార్యక్రమాలు, వివరాలను స్పష్టంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెంట జలందర్, అశ్వక్ హైమద్, నల్ల కిషన్‌రెడ్డి, గోపాల్, ఎండీ అతికొద్దీన్, శ్రీనివాస్‌గౌడ్, కిషన్, మధు, ప్రమీల, వాణి, డి.శ్రీనివాస్, రవికుమార్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : మండలంలోని పెర్కిట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం సొసైటీ చైర్మన్ నచ్చు చిన్నారెడ్డి ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ సొన్న నర్సింలు, డైరెక్టర్లు మామిడి గోపాల్, అంకపురం గంగారెడ్డి, టీసీ సాయన్న, ఇట్టెడి శేఖర్ రెడ్డి, కార్యదర్శి గౌస్ మోహినొద్దీన్, సిబ్బంది రాజలింగం, లింబాద్రి, పాల్గొన్నారు.



డబుల్ రోడ్లకు మహర్దశ

అద్దంలా మెరుస్తున్న రహదారులు - ఎమ్మెల్యేకు కృతజ్ఞతల వెల్లువ




అద్దంలా తయారైన మాక్లూర్ - మానిక్‌బండార్ డబుల్ రోడ్డు

మాక్లూర్ : మండలంలో పంచాయతీ రోడ్లు అద్దంలా మెరుస్తున్నాయి. దీంతో ఆర్అండ్‌బీ పరిధిలోని డబుల్ రోడ్లకు సైతం మహర్దశ కలిగింది. గ్రామీణ ప్రాంతాల్లో గుంతలమయంగా ఉన్న పంచాయతీ రోడ్లతో పాటు, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలను కలిపే ఆర్అండ్‌బీ పరిధిలోని డబుల్ రోడ్లకు నిధులు మంజూరు కావడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండల పరిధిలోని 22 గ్రామాలకు,18 తండాలను కలుపుతూ పంచాయతీ రోడ్లు, వీటికి తోడు ఎన్నో ఏళ్లుగా అధ్వానస్థితిలో ఉన్న డబుల్ రోడ్లు సైతం మరమత్తులకు నోచుకున్నాయి. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామాల్లో రోడ్లు నిరాదరణకు గురయ్యాయి. గ్రామాల్లో పాదచారులతో పాటు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్వరాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల రోడ్లతో పాటు మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలను కలిపే డబుల్ రోడ్లు సైతం అద్దంలా తయారయ్యాయి.

మండలంలోని దుర్గాగర్, సింగంపల్లి, ఎల్యానాయక్, మానిక్‌బండార్ తండాలతో పాటు, ముల్లంగి(బి) నుంచి బాపూజీ కాలనీ, మాక్లూర్ నుంచి కృష్ణనగర్, గుత్ప, రామచంద్రాపల్లి తదితర పంచాయతీ రోడ్ల పనులు ఇప్పటికే పూర్తి చేసుకున్నాయి. వీటికి తోడుగా ప్రభుత్వం ఆర్అండ్‌బీ పరిధిలోని డబుల్ రోడ్లకు కోట్ల రూపాయలు మంజూరు చేయడంతో పనులు తుది దశకు చేరుకున్నాయి. మాదాపూర్ నుంచి నందిపేట్ వరకు 10 మీటర్ల సింగిల్ రోడ్డు 12 కిలోమీటర్లకు రూ.15 కోట్లు మంజూరు కాగా పనులు పూర్తయ్యాయి. మానిక్‌బండార్ నుంచి బొంకన్‌పల్లి వయా మాదాపూర్ వరకు 12.5 కిలోమీటర్ల రోడ్డు పనులకు రూ.15 కోట్లు మంజూరు కాగా పనులు పూర్తయ్యాయి. జన్నేపల్లి నుంచి అయిలాపూర్, వయా కొత్తపల్లి, చిక్లీ, ధర్మోరా గ్రామాల వరకు 6.5 కిలోమీటర్ల రోడ్డు పనులకు రూ.8కోట్ల7లక్షలు మంజూరు కాగా పనులు పూర్తయ్యాయి.

44, 16, 63 నంబర్ల జాతీయ రహదారి మదన్‌పల్లి నుంచి మానిక్‌బండార్ వరకు 8 కిమీ రోడ్డు పనులకు రూ.10 కోట్లు మంజూరయ్యాయి. 63వ జాతీయ రహదారి నుంచి చిన్నాపూర్, కల్లెడ వరకు 7కిలో మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి , గుత్ప నుంచి ఆలూర్ వరకు పంచాయతీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని సంబంధిత అధికారులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన మూడున్నరేళ్లలో మండలంలో పీఆర్, ఆర్అండ్‌బీ రోడ్లు, బ్రిడ్జిలు, మూలమలుపులు మహర్దశకు నోచుకోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాలు అభివృద్ధికి నోచుకున్నాయి



తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే పీఆర్,ఆర్అండ్‌బీ రోడ్లు అభివృద్ధికి నోచుకున్నాయి.ప్రభుత్వ నిర్ణయంతో గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ పట్టింది. మారుమూల గ్రామాల్లో సైతం రోడ్లు అద్దంలా మెరుస్తున్నాయి. మండలాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

- న్యాలకంటి భోజన్న, రైతు ముల్లంగి(బి)

వేగిరంగా పనులు



మండలంలో డబుల్ రోడ్ల పనులు వేగంగా పూరయ్యాయి. మాదాపూర్- నందిపేట, మానిక్ బండార్-బొంకన్‌పల్లి, మాదాపూర్ వరకు పనులు ముగిశాయి. 44 జాతీయ రహదారి మదన్‌పల్లి నుంచి 63వ జాతీయ రహదారి మానిక్‌బండార్ వరకు పనులు త్వరలోనే మొదలుకావాల్సి ఉంది.

- రఘువీర్, ఏఈ, ఆర్అండ్‌బీ

వ్యర్థాల డంపు.. వరద కాలువ కంపు

కాలువలోకి చికెన్, మటన్ సెంటర్ల వ్యర్థాలు



కమ్మర్‌పల్లి సమీపంలో వరద కాలువ


వరదకాలువ కట్టపై పారవేసిన వ్యర్థాలు

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : మండల కేంద్రమైన కమ్మర్‌పల్లి, నాగాపూర్ సమీపంలో ఎస్సారెస్పీ వరద కాలువ, కాలువ కట్టలు చికెన్, మటన్ సెంటర్లలో వ్యర్థాలకు అడ్డాగా మారిపోయాయి. ఫలితంగా వరద కాలువ పరిసరాలు అంటే ఇది వరకు ఎంతో ముచ్చట పడే స్థానికులు అటు వెళ్లాలంటేనే ముక్కు మూసుకోవాల్సిందే అంటున్నారు. వ్యర్థాలను ప్రతి నిత్యం పారవేస్తుండడంతో అనారోగ్య పరిస్థితులు తలెత్తే ప్రమాదముందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఊరి బయటే కదా పారబోస్తున్నాము అంటూ తమ పని కానిస్తున్నారు చికెన్, మటన్ సెంటర్ల వ్యాపారులు. కానీ అది ఎంత నష్టమో అని అధికారులు ఆలోచించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని జాతీయ రహదారి నుంచి ఉప్లూర్, నాగాపూర్‌తో పాటు ఏర్గట్ల మండలానికి వెళ్లే రహదారులు ఎస్సారెస్పీ వరద కాలువ మీదుగా వెళ్తాయి. వరద కాలువ, రహదారులు కలిసే చోట నుంచి వరద కాలువకు ఇరువైపులా ఉన్న కట్టలపై మార్గాలు ఇటు 63వ నంబరు జాతీయ రహదారి వరకు, అటు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి మండలాల వరకు వెళ్లే వారి ద్విచక్ర వాహనాలతో, స్థానిక పంట పొలాలకు వెళ్లే రైతులతో సందడిగా ఉంటుంది. వరద కాలువపై పోస్తున్న వ్యర్థాలతో కాలువ కుడి కట్ట మార్గమంతా కంపు కొడుతోంది. మాంసపు వ్యర్థాలు డంప్ చేస్తుండడంతో కుక్కలకు నిలయంగా మారిపోయింది. మాంసపు వ్యర్థాల కోసం తిష్ట వేస్తున్న కుక్కలు రాత్రి పూట బీటీ రోడ్డు పైకి చేరుతుండడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కోళ్ళ, మేకల జంతు కళేబరాలను కాలువ నీటిలో వదిలేస్తున్నారు. దీంతో మత్స్యకారులు అనారోగ్యం బారినపడే అవకాశముంది. వరద కాలువ నుంచి ఎడమ వైపు చెరువులకు నీటి విడుదల తూములు ఉన్నాయి. కుళ్లిన వ్యర్థాలు చెరువులకు చేరితే పంటలకు, ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఉంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు సంచరించే పరిసరాలను, జలాన్ని బహిరంగగానే కలుషితం చేస్తున్నా చర్యలు చేపట్టడం తమ పని కాదన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు.

కుక్కలు ఎగబడుతున్నాయి



వరద కాలువ వెంట పారబోసే మాంసం ముక్కల కోసం వచ్చే కుక్కలు పొలాల్లో దూరి ఇబ్బంది పెడుతున్నాయి. రాత్రి పూట పొలానికి వెళితే మీదికి ఎగబడుతున్నాయి. తగు చర్యలు తీసుకొని ఇక్కడ వ్యర్థాలు పారబోయకుండా చేస్తే బాగుంటుంది. **- వెల్మల సాయన్న, రైతు**

నీటి ఎద్దడి నివారణకు చర్యలు


బోరుబావి తవ్వకాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి శ్రీవాణి

మెండోరా : గ్రామంలో తాగునీటి కోసం ఇబ్బంది పడకుండా కాలనీల్లో నీటి వసతి కల్పిస్తున్నట్లు సర్పంచి శ్రీవాణి అన్నారు. మండలంలోని పోచంపాడ్ గ్రామంలో ఆదివారం దత్త సాయి టెంపుల్ కాలనీ, చర్చిలో భక్తులకు నీటి వసతిని ఏర్పాటు చేసేందుకు బోరు బావి తవ్వకం పనులకు భూమి పూజ చేశారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కె.రమేశ్, చర్చి ఫాదర్ మాజీ సర్పంచి జాన్‌బాబు, కడారి ప్రకాశం, కొడముంజ రాజు, సంగీత్, మారుతీ, సునీల్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా కొనసాగుతున్న సీసీ డ్రైనేజీ పనులు


సీసీ డ్రైనేజీ నిర్మాణాలు

వేల్పూర్ : మండల కేంద్రంలో సీసీ డ్రైనేజీ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని 1, 2, 7, 8 వార్డుల్లో సీసీ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. కొంత కాలంగా అధ్వానంగా ఉన్న డ్రైనేజీలతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మురికి కాలువల నిర్మాణానికి జీపీ నుంచి 14వ ఆర్థిక నిధులు నుంచి రూ.25లక్షలతో మురికి కాలువలు నిర్మించడం జరుగుతుందని సర్పంచి నీరడి భాగ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే గ్రామంలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

గాండ్ల తేలికుల సంక్షేమానికి కృషి చేస్తా


నియామకపత్రం అందుకుంటున్న కమలాకర్

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : గాండ్ల తేలికుల జిల్లా సంఘం యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా కమ్మర్‌పల్లికి చెందిన బోడగొడ్డు కమలాకర్ నియమితులయ్యారు. ఆదివారం ఎడపల్లి మండల కేంద్రంలో జరిగిన యువజన విభాగం జిల్లా సమావేశం సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ గాండ్ల తేలికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇందల్వాయి కిషన్, జిల్లా అధ్యక్షుడు జి.డి. సాయన్న నియామక పత్రం అందజేసినట్లు కమలాకర్ తెలిపారు. గాండ్ల తేలికుల సంక్షేమానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌కు సన్మానం


వేముల ప్రశాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న వీడీసీ, టీఆర్ఎస్ నాయకులు

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : బీటీ రోడ్లకు నిధులు మంజూరు చేయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేసినందుకు భీమ్‌గల్, బెజ్జోరా వీడీసీల సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు ఆదివారం మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇరు గ్రామ కమిటీలు, నాయకులు ప్రశాంత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ముచ్కూర్ రోడ్డు నుంచి బడా భీమ్‌గల్ రోడ్డు వరకు రూ.65 లక్షలతో 1.10 కిలో మీటర్ల బీటీ రోడ్డు, రూ.70 లక్షలతో బెజ్జోరా నుంచి సిద్దపల్లి మీదుగా లింగాపూర్ వరకు బీటీ రోడ్డు రెన్యూవల్ పనులకు రూ.70 లక్షలు మంజూరు చేయించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భీమ్‌గల్ మల్లెల లక్ష్మణ్, మూత లింబాద్రి, బెజ్జోరా సర్పంచ్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘ సభ్యుల విరాళం


విరాళం అందజేస్తున్న ముంబాయి పద్మశాలీ సంఘం సభ్యులు

ఏర్గట్ల : ముంబయిలో స్థిర పడిన తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన పద్మశాలీ సంఘ సభ్యు లు ఆదివారం గ్రామాభివృద్ధి కమిటీకి రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు తాటికొండ భూమేశ్వర్ మాట్లాడుతూ గ్రామస్తులు అమ్మవారి ఆలయం వద్ద మరుగు దొడ్ల నిర్మాణం కోసం తమ దృష్టికి తీసుకురావడంతో ముంబాయిలో నివసిస్తున్న పద్మశాలీ సంఘ సభ్యులందరం కలిసి విరాళం అందజేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అశోక్ యాదవ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజపూర్ణానందం, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముంబాయి పద్మశాలీ సంఘ సభ్యులు బండి లింబాద్రి, గిరి, నగేశ్, గంగాధర్, శివారం, ముకుందు, రవీందర్, సురేశ్, వీడీసీ సభ్యులు దేవదాస్, భూమన్న, మోహన్ రెడ్డి, భూమయ్యా, పద్మశాలీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రజావాణి

ముప్కాల్ : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి సోమవారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో తిరిగి మరుసటి రోజైన మంగళవారం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని సత్వరమే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

ఎమ్మెల్యే పై విమర్శలు తగదు

బాల్కొండ : బాల్కొండ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకుడు రాజారాం యాదవ్ ఆరోపణలు చేయడం అవివేకమని మండల కో ఆప్షన్ మెంబర్ షాహిద్ అన్నారు. రాజారాం యాదవ్ రాజకీయ ఉనికి కోసం కొండను ఢీకొనే ప్రయత్నం చేస్తున్నాడని, ఆయన పాచిక బాల్కొండ సెగ్మెంట్‌లో పని చేయదని అన్నారు.

పూర్తికావస్తున్న కంప్యూటరీకరణ


ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న తహసీల్దార్

ఏర్గట్ల : భూ రికార్డుల ప్రక్షాళన వివరాల కంప్యూటరీకరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు తహసీల్దార్ ముంతజిబుద్దీన్ తెలిపారు. కార్యాలయంలో రికార్డుల ఆన్‌లైన్ విభాగాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల మేలు కోరి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూరికార్డు ప్రక్షాళన సర్వే కార్యక్రమం అన్ని గ్రామాల్లో పూర్తయిందని అందులో భాగాంగనే కంప్యూటరీకరణ జరుగుతుందని అన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వెంటనే 1బీ, పహాణీలు,1బీ, మ్యానువల్ పహణీలు పూర్తి చేసి ఆర్డీవో,కలెక్టర్ కార్యాలయాలకు పంపిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ చేసే కార్యక్రమంలో వీఆర్వోలు శంకర్, రమేశ్, కంప్యూటర్ ఆపరేటర్లు రాకేశ్, సందీప్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

డాక్టర్ మమతకు ప్రొఫెసర్‌గా ఉద్యోగోన్నతి

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : తెలంగాణ విశ్వవిద్యాలయంలోని వృక్షశాస్త్ర విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మమతకు భూపాలపల్లి జిల్లా ములుగులో ఏర్పాటైన అటవీశాఖ కళాశాలలో ప్రొఫెసర్‌గా ఉద్యోగం వచ్చింది. ఆమె టీయూలో 2007 మార్చి ఒకటిన అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. సుమారు 11 సంవత్సరాలు ఇక్కడ ఉద్యోగాన్ని నిర్వహించారు. టీయూలో ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్‌గా, అకాడమిక్ ఆడిట్ సెల్ జేడీగా, స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌గా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా బోటనీ విభాగాలకు బీవోఎస్‌గా వివిధ విభాగాల్లో పని చేశారు. టూటాకు ఐదు సార్లు ఉపాధ్యక్షురాలిగా పదేళ్లు తన సేవలందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మమతకు టూటా అధ్యక్షుడు డాక్టర్ రాజారాం, కార్యదర్శి పున్నయ్య, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

సీసీ కెమెరాల ఏర్పాటుపై విద్యార్థినుల ఆందోళన

మౌలిక సదుపాయాలను కల్పించడం లేదని హాస్టల్‌కు తాళంవేసి నిరసన



టీయూలో ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థినులు



సంబంధిత అధికారులను నిలదీస్తున్న విద్యార్థినులు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : తెలంగాణ విశ్వవిద్యాలయంలో మెయిన్ క్యాంపస్ బాలికల హాస్టల్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై విద్యార్థినులు ఆదివారం ఆందోళనకు దిగారు. మెస్ నిర్వహణ సరిగా లేదని, వార్డెన్ అందుబాటులో ఉండడంలేదని వారు మండిపడ్డారు. ఆదివారం విద్యార్థినులు హాస్టల్‌కు తాళం వేసి ఆందోళనకు దిగారు. అక్కడే బైటాయించి నిరసన తెలిపారు. బాలికల హాస్టల్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమేంటని వారు ప్రశ్నించారు. ఆడపిల్లలు రోడ్డుపైకి వచ్చేదాకా చూస్తారా.. సిగ్గు సిగ్గు.. అంటూ నినాదాలు చేశారు. వెంటనే వీసీ రావాలంటూ పట్టుబట్టారు. అక్కడే ఉన్న కేర్ టేకర్ అధికారులకు సమాచారమిచ్చాడు. పాడైన గ్రైండర్‌ను బాగు చేయించేందుకు డబ్బులు లేవని బుకాయిస్తున్న అధికారులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎక్కడి నుంచి వచ్చాయని వారు నిలదీశారు. హాస్టల్‌లో వంటకాలు బాగాలేవని, నీటి వసతి కూడా ఇబ్బందిగా ఉందని వార్డెన్ ప్రవంతికి తెలియజేసినా పట్టించుకోవడంలేదన్నారు. అనారోగ్య సమస్యలన్నింటికీ నర్సు ఒకేరకమైన ట్యాబ్లెట్లు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు దాదాపు మూడు గంటలపాటు ఆందోలన నిర్వహించారు.వార్డెన్ అబ్దుల్ ఖని, ఏఈ వినోద్ వర్సిటీకి వచ్చి విద్యార్థినులకు నచ్చ జెప్పినా వారు వినిపించుకోలేదు. సమస్యలపై చీఫ్ వార్డెన్ బేతాళ సాయిలును విద్యార్థినులు నిలదీశారు. ఇబ్బందులు, సమస్యలను లిఖిత పూర్వకంగా అందజేస్తే టీయూ వీసీ దృష్టికి తీసుకెళ్తామన్నారు.
వీసీతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చీఫ్ వార్డెన్ హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు.

మానవత సదన్ సేవలు అభినందనీయం

ఇన్‌కం ట్యాక్స్ జాయింట్ కమిషనర్ సంజయ్ చేగంటి



పిల్లలకు దుస్తులు పంపిణీ చేస్తున్న సంజయ్, క్లబ్ సభ్యులు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : మానవత సదన్‌ను ఏర్పాటు చేసి పిల్లలకు ఆశ్రయమిచ్చి వారు చదువుకునే ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇన్‌కం ట్యాక్స్ జాయింట్ కమిషనర్ సంజయ్ చేగంటి న్నారు. మండల కేంద్రంలోని మానవత సదన్ పిల్లలకు లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో దుస్తులను ఆదివారం పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. కల్లూరి సాయితేజ మిత్రులు, నిజామాబాద్‌లోని చార్టెడ్ అకౌంటెంట్ యాదగిరి కలిసి సుమారు రూ.60వేలు విలువ చేసే దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ సంజయ్ మాట్లాడారు. గత కలెక్టర్ యోగితారాణ(ప్రస్తుతం హైదరాబాద్), ప్రస్తుత కలెక్టర్ రవీందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పేదలకు సేవలందించడంలోనే సంతృప్తి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వీరేశం, సత్యనారాయణ, కృష్ణారెడ్డి, రవీందర్, లక్ష్మీనారాయణ, గంగరాజ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

డివిజన్‌లో వేగిరంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు



తాడ్కోల్ శివారులో ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్న దృశ్యం

బాన్సువాడ, నమస్తే తెలంగాణ : డివిజన్ కేంద్రంలోని సికిందర్ కాలనీ, బీడీ వర్కర్స్‌కాలనీ, తాడ్కోల్ శివారులో ప్రభుత్వం గూడు లేని నిరుపేదలకు నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. బీడీ వర్కర్ కాలనీల్లో ఇండ్ల నిర్మాణ పనులు స్లాబ్ లెవల్లో ఉండగా, సికిందర్ కాలనీల్లో ప్లాస్టరింగ్ పనులు కొనసాగుతున్నాయి. రెండున్నర నెలల క్రితం తడ్కోల్ శివారులో నిర్మాణాలు ప్రారంభమైన 500 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులు జెట్ స్పీడ్‌గా కొనసాగుతున్నాయి. త్వరలోనే మరో 50 ఇండ్ల నిర్మాణపనులు ప్రారంభంకానున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డి ప్రత్యేక కృషితో డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులు చురుకుగా సాగుతుండడంపై నియోజకవర్గ ప్రజలు హర్షం ప్రకటిస్తున్నారు.

ముగిసిన శిక్షణ శిబిరం

నిజామాబాద్ స్పోర్ట్స్ : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెట్రోల్ లీడర్ల శిక్షణ శిబిరం ముగిసింది. రైల్వే స్టేషన్ రోడ్డులోని జిల్లా సంఘ భవనంలో ఈనెల 27నుంచి 31వరకు ఐదురోజుల పాటు ఈ శిబిరం జరిగింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన 66మంది గైడ్ విద్యార్థినులు పాల్గొన్నారు. ఐదు రోజుల శిక్షణ శిబిరంలో వివిధ అంశాలపై శిక్షణ, అవగాహనను కల్పించి పరీక్షలను నిర్వహించారు. ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిర్వహించి వారిని ఉత్సాహపరిచారు. ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో భాగంగా పతకాన్ని ఆవిష్కరించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు మతాలకు సంబంధించిన వ్యక్తిగత ప్రార్థనలు చేయించి మతాలకతీతంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ నిర్వహణ విధానాలను పాటించాలని సూచించారు. జిల్లా సంఘం కార్యదర్శి డి.వెంకట్రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ శిబిరంలో ఏఎస్‌ఓసీ లింగం, ఎంపి రాజులు, వనజ, మౌనిక, సంధ్య, లక్ష్మీనారాయణ, మీరాభాయ్, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

సీడీపీవో గ్రాండ్ మోడల్ పేపర్



మెయిన్ నిపుణ తరువాయి

101. స్వధార్ గృహాల్లో వృద్ధ మహిళలు గరిష్ఠంగా ఎన్నేండ్ల వరకు ఉండొచ్చు?
1) ఐదేండ్లు 2) నాలుగేండ్లు
3) మూడేండ్లు 4) రెండేండ్లు

102. ఉజ్వల పథకం అమలు కోసం రాష్ట్రాలు ఎంత శాతం నిధులు భరించాల్సి ఉంటుంది?
1) 10 శాతం 2) 30 శాతం
3) 50 శాతం 4) 25 శాతం

103. POCSO చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2012, నవంబర్ 14 2) 2012, అక్టోబర్ 14
3) 2012, నవంబర్ 24 4) 2012, అక్టోబర్ 24

104. పూర్ణశక్తి కేంద్రాలను ఏ పథకం కింద ఏర్పాటు చేశారు?
1) సబల 2) ఉజ్వల
3) NMEW 4) POCSO ACT

105. NRHM ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2005, ఏప్రిల్ 12 2) 2005, ఏప్రిల్ 21
3) 2005, ఏప్రిల్ 24 4) 2005, ఏప్రిల్ 26

106. మొబైల్ వ్యాక్సిన్ సేవలు ప్రారంభించిన తొలి రాష్ట్రం?
1) తెలంగాణ 2) గోవా
3) హర్యానా 4) కర్ణాటక

107. కింది వాటిలో దేన్ని 'ఇంటర్నేషనల్ బిల్ ఆఫ్ రైట్స్ ఫర్ ఉమెన్'గా పిలుస్తారు?
1) CRC 2) CEDAW
3) UNDHR 4) RGSEAB

108. బాలబంధు పథకాన్ని ఎవరు అమలు చేస్తున్నారు?
1) మానవవనరుల అభివృద్ధి శాఖ
2) కుటుంబ, శిశు సంక్షేమ శాఖ
3) NCPCR 4) NCW

109. 'తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్' అనే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2014, నవంబర్ 24 2) 2015, నవంబర్ 24
3) 2014, నవంబర్ 25 4) 2015, నవంబర్ 25

110. SJGSY పథకంలో ఎన్ని గ్రామీణాభివృద్ధి పథకాలను విలీనం చేశారు?
1) 5 2) 4 3) 6 4) 7

111. ఏ కమిటీ సూచనల మేరకు NRLM ను రూపొందించారు?
1) హషీమ్ కమిటీ 2) రామ్‌ధన్ కమిటీ
3) రాధాకృష్ణ కమిటీ 4) రంగరాజన్ కమిటీ

112. 'ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన' పథకం కింద శాశ్వత వైకల్యం కలిగినప్పుడు ఎంత మొత్తం చెల్లిస్తారు?
1) లక్ష 2) లక్షా యాభై వేలు
3) మూడు లక్షలు 4) 2 లక్షలు

113. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. గ్రామజ్యోతి 1. గంగదేవిపల్లి
బి. హరితహారం 2. చిలుకూరు
సి. మిషన్ కాకతీయ 3. సదాశివపేట
డి. పల్లె ప్రగతి 4. కొడిపల్లి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-1, సి-4, డి-3

114. కింది వాటిలో దేన్ని స్టెప్ మైగ్రేషన్ అంటారు?
1) తాత్కాలిక వలసలు 2) సుదీర్ఘ వలసలు
3) గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు
4) పట్టణాల నుంచి గ్రామాలకు వలసలు

115. అంతర్జాతీయ వలస విషయంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న దేశం?
1) చైనా 2) ఇండియా
3) ఆస్ట్రేలియా 4) బ్రెజిల్

116. దేశంలో అత్యధికంగా కనిపించే వలస రూపం ఏది?
1) రూరల్ టు అర్బన్ మైగ్రేషన్
2) అర్బన్ టు రూరల్ మైగ్రేషన్
3) ఇంటర్నేషనల్ మైగ్రేషన్
4) ఇంట్రా నేషనల్ మైగ్రేషన్

117. ఆల్కహాలిజం అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) అబ్రహం మాస్లో
3) స్పెన్సర్ 4) కొలిన్స్

118. మద్యపానం సేవించేవారిని 5 రకాలుగా వర్గీకరించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) డాన్ కాహలన్
3) మార్షల్ 4) క్లీఫర్డ్ బీర్స్

119. కింది వాటిలో తీవ్రమైన ఆల్కహాల్ సేవనాన్ని గుర్తించండి?
1) α ఆల్కహాలిజం 2) β ఆల్కహాలిజం
3) ε ఆల్కహాలిజం 4) γ ఆల్కహాలిజం

120. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సారా వ్యతిరేక ఉద్యమం ఏ గ్రామంలో ప్రారంభమైంది?
1) కొడిపల్లి 2) గంగదేవిపల్లి
3) దూబగుంట 4) చౌటుప్పల్

121. స్కిల్ ఇండియా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2015, నవంబర్ 2) 2014, నవంబర్
3) 2015, అక్టోబర్ 4) 2014, అక్టోబర్

122. 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' నినాదం?
1) బెట్టర్ ఇండియా, బ్రైట్ ఇండియా
2) లెట్ అజ్ మేక్ ఇండియా, ద స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్
3) యువ భారత్, నైపుణ్య భారత్
4) యువశక్తి, భారత శక్తి

123. అరిస్టాటిల్ మోడల్ ఆఫ్ కమ్యూనికేషన్‌లో లేని అంశం ఏది?
1) స్పీకర్ 2) స్పీచ్ 3) ఆడియన్స్ 4) సిగ్నల్

124. గ్రేప్‌వైన్ కమ్యూనికేషన్ అంటే ఏమిటి?
1) ఫార్మల్ కమ్యూనికేషన్
2) ఇన్‌ఫార్మల్ కమ్యూనికేషన్
3) వెర్బల్ కమ్యూనికేషన్
4) నాన్‌వెర్బల్ కమ్యూనికేషన్

125. కింది వాటిలో 3D ఉపకరణాన్ని గుర్తించండి?
1) ఏనుగు బొమ్మ 2) ఏనుగు పటం
3) ఏనుగు వీడియో 4) 1, 3

126. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. ఆత్మహత్య ఆలోచనలు 1. Social Group work
బి. మంచినీటి సమస్య 2. Social Action
సి. భూ నిర్వాసితులు 3. Community Organisation
డి. సూక్ష్మ పరపతి 4. Social Case Work
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-3

127. కింది వాటిలో వ్యక్తి సేవాపద్ధతి సూత్రం కానిది ఏది?
1) Rapport 2) Venalation
3) Communication 4) Acceptance

128. సంఘ సంక్షేమ కృషి లేదా శాస్త్రం అనేది?
1) ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం
2) సమస్యలకు పరిష్కారం చూపడం
3) సమస్యలకు శాస్త్రీయ పరిష్కారం చూపడం
4) పైవన్నీ

129. వ్యక్తిసేవా పద్ధతికి సంబంధించి 4 'P'లను తెలిపినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

130. సోషల్ డయాగ్నసిస్ అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

131. కింది వాటిలో సోషల్ కేస్‌వర్క్ జోక్యాన్ని గుర్తించండి?
ఎ. రెఫరల్ సేవలు బి. మంత్రణం సేవలు
సి. ప్రదర్శనలు డి. సమూహ చర్చలు
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

132. సంఘ సంక్షేమశాస్త్రం ఎందుకు వృత్తిగా పరిగణించబడుతున్నది?
ఎ. కోడ్ ఆఫ్ ఎథిక్స్ ఉంది కాబట్టి
బి. శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆధారపడి ఉంది కాబట్టి
సి. సమాజంలో దీని సేవలు అవసరం కాబట్టి
డి. వృత్తిపరమైన విలువలు పాటిస్తుంది కాబట్టి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) బి, సి 4) ఎ, సి, డి

133. సోషల్ కేస్‌వర్క్ ప్రాసెస్‌ను గుర్తించండి?
1) ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - స్టడీ - ఎవాల్యేయేషన్ - ఇంటర్వెన్షన్
2) ఇన్‌టేక్ - ఇంటర్వెన్షన్ - స్టడీ - డయాగ్నసిస్ - ఎవాల్యుయేషన్
3) ఇన్‌టేక్ - స్టడీ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్
4) స్టడీ - ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్

134. క్లైంట్ అంటే?
1) సమస్యల్లో ఉన్నవాడు
2) సమస్యల్లో ఉండి సోషల్‌వర్కర్‌ను సహాయం కోరినవాడు
3) వినియోగదారుడు 4) పైవన్నీ

135. సమూహ సేవ ప్రధాన తత్వాన్ని గుర్తించండి?
1) సమూహ అనుభవాల ద్వారా సమస్యలు తీర్చడం
2) చర్చల ద్వారా సమస్య పరిష్కారం
3) పోలికల ద్వారా సమస్య పరిష్కారం
4) పైవన్నీ

136. ఇన్‌వాలెంటరీ గ్రూప్, వాలెంటరీ గ్రూప్ అనే భావనను తెలిపినది ఎవరు?
1) ఫెర్డినాండ్ లోనిస్ 2) సోర్కిన్
3) సాండర్సన్ 4) కూలే

137. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ వర్క్ అనేది ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1944 2) 1936 3) 1924 4) 1928

138. క్షేత్ర సిద్ధాంతాన్ని తెలిపినది ఎవరు?
1) హామిల్టన్ 2) జేమ్స్
3) కర్ట్‌లెవిన్ 4) మెకైవర్

139. కింది వాటిలో కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ఎలిమెంట్ కానిది?
1) కమ్యూనిటీ ఆర్గనైజర్ 2) ఏజెన్సీ
3) క్లైంట్ 4) ఇండివిజువల్స్ ఇన్ గ్రూప్

140. 'వర్కింగ్ విత్ కమ్యూనిటీస్' అనే గ్రంథాన్ని రాసినది ఎవరు?
1) రాస్ 2) గాంగ్రేడ్
3) సురేష్ 4) సిద్ధిఖి

141. అల్మా-అటా డిక్లరేషన్ దేనికి సంబంధించినది?
1) ప్రాథమిక ఆంగ్లం 2) ప్రాథమిక సంరక్షణ
3) టీకాలు 4) పైవన్నీ

142. నల్లగొండ టెక్నిక్ దేనికి సంబంధించినది?
1) నీటిశుద్ధి పద్ధతి 2) కంపోస్ట్ తయారీ పద్ధతి
3) ఘన పదార్థాల నిర్వహణ పద్ధతి
4) ఇమ్యునైజేషన్ పద్ధతి

143. WHO ప్రకారం ఆరోగ్యం అనే నిర్వచనంలో భాగం కాని అంశం ఏది?
1) ఉద్వేగపరమైన అంశం
2) మానసికపరమైన అంశం
3) శారీరకపరమైన అంశం
4) సాంఘికపరమైన అంశం

144. పోలియో మెల్లిటస్‌కు కారణమయ్యే వైరస్ ఏది?
1) అర్బో వైరస్ 2) ఎంటిరో వైరస్
3) లెంటి వైరస్ 4) కరోనా వైరస్

145. 'ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2017 2) 2016 3) 2015 4) 2014

146. 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 1995 2) 1985 3) 2001 4) 2013

147. పెంటావాలెంట్ టీకాలో ఎన్ని సంక్రమణ వ్యాధులకు సంబంధించిన టీకాలు ఉంటాయి?
1) ఆరు 2) నాలుగు 3) మూడు 4) ఐదు

148. కిందివాటిలో విటమిన్ C దేనిలో అధికంగా లభిస్తుంది?
1) ఉసిరి 2) నిమ్మ 3) చింతపండు 4) బత్తాయి

149. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంతమంది జనాభాకు ఆరోగ్య సేవలు అందిస్తుంది?
1) 20,000-30,000 2) 10,000-20,000
3) 5,000-10,000 4) 15,000-25,000

150. USHA అనే క్యాడర్ ఏ పథకంలో భాగంగా ఉన్నది?
1) NRHM 2) NUHM
3) IGNUY 4) NHM

సమాధానాలు

101-1	102-2	103-1	104-3	105-1	106-1
107-2	108-3	109-1	110-3	111-3	112-4
113-1	114-4	115-2	116-1	117-1	118-2
119-3	120-3	121-2	122-2	123-4	124-2
125-1	126-2	127-2	128-3	129-1	130-2
131-1	132-1	133-3	134-2	135-1	136-3
137-2	138-3	139-3	140-4	141-1	142-1
143-1	144-2	145-1	146-2	147-4	148-1
149-1	150-2.				

---

1. చంద్రయాన్-1 ప్రయోగాన్ని ఎప్పుడు నిర్వహించారు?
1) 2007 2) 2008 3) 2009 4) 2010

2. 4500- 5000 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం ప్రయోగించగలిగే భారత అంతరిక్ష నౌక?
1) పీఎస్ఎల్వీ-XL 2) జీఎస్ఎల్వీ- మార్క్ I
3) జీఎస్ఎల్వీ- మార్క్ II 4) జీఎస్ఎల్వీ- మార్క్ III

3. సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో పూర్తిస్థాయిలో ఎన్ని రాకెట్ లాంచింగ్ పాడ్‌లు ఉన్నాయి?
1) 1 2)2 3) 3 4) 4

4. ఇప్పటి వరకు ఎన్ని జీఎస్ఎల్వీ ప్రయోగాలు నిర్వహించారు?
1)7 2)8 3)9 4)10

5. చుట్టూ స్ట్రాప్ -ఆన్ మోటార్లు లేని పీఎస్ఎల్వీ కోర్ అలోన్ రూపం లిఫ్ట్ - అఫ్ సమయంలో బరువు ఎంత?
1) 294 టన్నులు 2) 320 టన్నులు
3) 230 టన్నులు 4) 630 టన్నులు

6. ఇస్రో ప్రయోగించిన జపాన్ ఉపగ్రహం?
1) టెక్సర్ 2) అజైల్
3) యూనిబ్రైట్ 4) ప్రొయిటరస్

7. కింది వాటిలో ఇస్రో ఇప్పటి వరకు ఏ దేశ ఉపగ్రహాలను ప్రయోగించలేదు?
1) అల్జీరియా 2) లక్సెంబర్గ్
3) అర్జెంటీనా 4) నైజీరియా

8. ఇస్రో ఇనర్షియల్ సిస్టం యూనిట్ ఎక్కడ ఉన్నది?
1) బెంగళూరు 2) అహ్మదాబాద్
3) తిరువనంతపురం 4) ముంబై

9. అంగారక కక్ష్యలోకి విజయవంతంగా మంగళ్‌యాన్ చేరినట్లు మొదట గుర్తించినది?
1) ఇండియన్ డీప్ నెట్‌వర్క్
2) కాన్‌బెర్రా డీప్ స్పేస్ నెట్‌వర్క్
3) నాసా డీప్ స్పేస్ నెట్‌వర్క్
4) యురోపియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్

10. అంగారకుడిపై ప్రధానంగా ఏ వాయువును గుర్తిస్తే జీవ సంకేతాలకు సమాచారం లభించే అవకాశం ఉంటుంది?
1) అమ్మోనియా 2) మిథేన్
3) హైడ్రోజన్ 4) ఆక్సిజన్

11. చంద్రయాన్-1లో భాగంగా ఏ దేశానికి చెందిన పరికరం చంద్రుడిపై నీటి జాడలను గుర్తించింది?
1) భారత్ 2) అమెరికా
3) బెల్జియం 4) జర్మనీ

12. జీఎస్ఎల్వీ- మార్క్3 నౌక బరువు?
1) 294 టన్నులు 2) 409 టన్నులు
3) 630 టన్నులు 4) 750 టన్నులు

13. ఈశాన్య రాష్ట్రాల్లో అంతరిక్ష సేవలను విస్తరించే లక్ష్యంతో ఏర్పాటైన నార్త్ ఈస్ట్రన్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఎక్కడ ఉన్నది?
1) యుమియం, మేఘాలయ 2) పాకియాంగ్, సిక్కిం
3) దిస్‌పూర్, అసోం 4) అగర్తల, త్రిపుర

14. క్రయోజనిక్ ఇంజిన్‌లో వినియోగించే ప్రొపెల్లెంట్?
1) ద్రవ ఆక్సిజన్ 2) డైమిథైల్ హైడ్రోజన్
3) ద్రవ హైడ్రోజన్ 4) పాలిబ్యూటాడైఈన్

జవాబులు: 1-2, 2-1, 3-4, 4-2, 5-3, 6-3, 7-4, 8-3, 9-3, 10-2, 11-2, 12-2, 13-3, 14-1

2018 జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- నేటి నుంచి కొత్త జీవితం ఆరంభిద్దాం
- నూతన ఆలోచనలకు శ్రీకారం చుడదాం

మనలో బోలెడంత నైపుణ్యం ఉండొచ్చు. వ్యాపారంలో చేయి తిరిగి ఉండొచ్చు. అయితే సమయ పాలన లేకపోతే ఎంచుకున్న పనిలో రాణించడం కష్టం. సమయం మనకు ఎంత ముఖ్యమో మిగతా వారికీ అంతేనన్న సంగతి మరిచిపోకూడదు. పనులు వాయిదా వేసుకునే విధానానికి స్వస్తి పలికి ఏరోజు పని ఆరోజు చేయడం అలవర్చుకోవాలి.

సమయ పాలన పాటించడం





దురలవాట్లు వదిలేద్దాం

గడిచిన సంవత్సరంలో అలవాట్లు అత్యవసరంగా మారి మన జీవితాన్ని శాసించే స్థాయికి తెచ్చిన చెడు అలవాట్లకు గుడ్‌బై చెప్పేందుకు జనవరి ఫస్ట్‌ను వేదికగా ఉపయోగించుకోవాలి. మనసుకు, శరీరానికి హాని కలిగించే మద్యం, మత్తు పానీయాలు, సిగరెట్, గుట్కా తదితర దురలవాట్ల నుంచి దూరంగా ఉండేందుకు ఈ రోజు నుంచే నిర్ణయం తీసుకుందాం. వాటిని ముట్టబోమని ప్రతినబూనుదాం.



నేటి నుంచే లక్ష్యానికి బీజం పడాలి

కాలాన్ని సరిగ్గా వినియోగిస్తే కాసుల వర్షం కురిపిస్తుందంటారు ఆర్థిక నిపుణులు. కాలం కంటే కాస్త ముందు కెళ్లి ఆలోచించే వాళు కాలానుగుణంగా వచ్చే మార్పులను జీర్ణించుకునేలా విజేతలవుతారు. నిర్ణీత గడువు ఉంటే నిర్దిష్ట సమయం లోపు గమ్యాన్ని చేరుకోవచ్చు. ఆదరబాదరగా, ఉన్న పళంగా, మెడ మీద కత్తి పెట్టినట్టు ఏ పని చేసినా దానిలో పరిపూర్ణత లోపిస్తుంది. కాలాన్ని సద్వినియోగం చేసుకోనంత కాలం డబ్బు, వనరులు, తెలివితేటలు, నైపుణ్యాలను వినియోగించుకోలేం.



వె ల్ క మ్ టు 2018

వేకువజామున లేద్దాం..

మత్తు వదలరా... నిద్దుర మత్తు వదలరా... అనే గీతాన్ని గుర్తుకు తెచ్చుకొని వేకువజామునే నిద్రలేచే కొత్త అలవాటు చేసుకుంటే మంచింది దీంతో ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడం, మానసిక వ్యాధులను దూరం చేసుకోవచ్చు. మొదట్లో కొంత ఇబ్బందిగా అనిపించినా అలవాటయ్యాక అది మనకెంతో మేలు చేస్తుంది.



డైరీ రాయడం

డైరీ రాయాలని చాలా మంది కొత్త సంవత్సరంలో కొనుగోలు చేస్తారు. నెల రోజుల పాటు బాగానే రాస్తారు. రెండో నెల నుంచి ఏడాది ముగింపు వరకు డైరీ లోని పేజీలు ఖాళీగానే ఉంటాయి. డైరీ రాయడం మంచి అలవాటు. ఏ రోజు విషయాలను ఆరోజు డైరీలో రాసుకోవడంతో మన జ్ఞాపకాలను అక్షరరూపంలో నిక్షిప్తం చేసుకోవచ్చు.





సానుకూల దృక్పథం..

చిన్నపాటి సమస్యలతో కుంగిపోవడం మంచి లక్షణం కాదు. సమస్య వచ్చినప్పుడు పాజిటివ్‌గా ఆలోచించాలి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్న సంగతి మరవకూడదు. కష్టాలు ఎదురైనప్పుడు విజయం కోసం అన్వేషించాలి. ఆత్మీయులు, స్నేహితులతో చర్చించాలి. సానుకూల దృక్పథంతో ప్రత్నిస్తే విజయం తథ్యం.

2017 సంవత్సరం నిన్నటితో ముగిసింది. నేటి నుంచి 2018 సంవత్సరంలోకి అడుగుపెట్టాం. నూతన సంవత్సరాన్ని జీవితానికి అనుకూలంగా తీర్చిదిద్దికునేందుకు నడుం బిగిద్దాం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్యాలను చేరుకునేలా ముందుకు సాగుదాం. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం, కార్య సిద్ధి కోసం అహర్నిశలు పాటుపడడం, ఓటమి ఎదురైనా నిరాశ, నిస్పృహలకు గురి కాకుండా మరింత పట్టుదలతో ముందుకుసాగడమే విజయానికి నాంది అవుతుంది. కొత్త సంవత్సరంలో పాత అలవాట్లను విడనాలి. అందుకు తగినట్లు కార్యాచరణ రూపొందించుకోవాలి.

-నిజామాబాద్ డెస్క్

క్యాలెండర్ మనిషి బుద్ధితో పుట్టింది. దానితోనే పెరిగింది. బుద్ధి చేసే ప్రయోగాలన్నింటికీ ముడి సరుకుగా మారింది. చివరికు ఆ బుద్ధి జీవినే నడిపిస్తుంది. తేదీ, తిథి, వారం, నక్షత్రం ఏదీ కావాలన్నా మన చూపు క్యాలెండర్ వైపు మళ్లడం సహజంగా మారింది.

క్యాలెండర్ ఆవిర్భావం ఇలా..

ప్రతి ఉత్సవానికో చరిత్ర ఉటుంది. అలానే కొత్త ఏడాదికి ఉన్న చరిత్రను ఓసారి చూద్దాం. కొత్త సంవత్సర వేడుకలకు నాలుగు వేల ఏళ్ల చరిత్ర ఉంది. బాబిలోనియన్ల కాలం నుంచి ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. జనవరి ఒకటిన కొత్త ఏడాది ప్రారంభంగా భావిస్తూ జూలియస్ సీజర్ కాలం నుంచే మొదలైందని చరిత్ర చెబుతోంది. క్రీ.శ 46వ సంవత్సరంలో సీజర్



లిఖిత పూర్వకంగా క్యాలెండర్ తయారు చేయించాడు. పూర్వం నుంచి రెండు క్యాలెండర్లు ప్రాచుర్యంలో ఉండేవి. ఒకటి సూర్యమాన..అనగా సోలార్ అని అర్థం. రెండోది చంద్రమాన క్యాలెండర్... అనగా దీనిని లూనార్ పేరుతో పిలుస్తారు. జూలియస్ సీజర్ తయారుచేయించిన మొదటి కాలమాన పట్టిక సోలార్ క్యాలెండర్. ఈ క్యాలెండర్ ఆధారంగానే జనవరి 1న కొత్త సంవత్సరం ప్రారంభ దినంగా నేటికీ ఉత్సవాలు జరుగుతున్నాయి. తరువాత క్యాలెండర్ చరిత్రను పోప్-13వ గ్రగరీ అనే మత బోధకుడు దానిని తిరగరాయించాడు. గ్రగరీ ఆదేశాల మేరకు ఆలోసియస్ లిలియస్ అనే మేధావి అందరికీ ఆమోదయోగ్యంగా కొత్త క్యాలెండర్ రూపొందించాడు. సీజర్ క్యాలెండర్‌కు ఆయన సవరణలు చేసి దానిలో 365రోజులు, 12నెలలు, 52వారాలను చేర్చి... అదనంగా 1రోజు 'లీఫ్ ఇయర్'గా రూపొందించిన క్యాలెండర్‌ను తయారు చేశాడు.గ్రగరీ గౌరవార్థం ఆ క్యాలెండర్‌ను 'గ్రగోరియన్' క్యాలెండర్‌గా నామకరణం చేశారు. దీని ప్రకారంగానే యావత్ ప్రపంచం జనవరి 1న కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకుంటుంది.

2018 జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

2018 Happy New Year!

- నేటి నుంచి కొత్త జీవితం ఆరంభిద్దాం
- నూతన ఆలోచనలకు శ్రీకారం చుడదాం

సమయ పాలన పాటించడం

మనలో బోలెడంత నైపుణ్యం ఉండొచ్చు. వ్యాపారంలో చేయి తిరిగి ఉండొచ్చు. అయితే సమయ పాలన లేకపోతే ఎంచుకున్న పనిలో రాణించడం కష్టం. సమయం మనకు ఎంత ముఖ్యమో మిగతా వారికీ అంతేనన్న సంగతి మరిచిపోకూడదు. పనులు వాయిదా వేసుకునే విధానానికి స్వస్తి పలికి ఏరోజు పని ఆరోజు చేయడం అలవర్చుకోవాలి.







దురలవాట్లు వదిలేద్దాం

గడిచిన సంవత్సరంలో అలవాట్లు అత్యవసరంగా మారి మన జీవితాన్ని శాసించే స్థాయికి తెచ్చిన చెడు అలవాట్లకు గుడ్‌బై చెప్పేందుకు జనవరి ఫస్ట్‌ను వేదికగా ఉపయోగించుకోవాలి. మనసుకు, శరీరానికి హాని కలిగించే మద్యం, మత్తు పానీయాలు, సిగరెట్, గుట్కా తదితర దురలవాట్ల నుంచి దూరంగా ఉండేందుకు ఈ రోజు నుంచే నిర్ణయం తీసుకుందాం. వాటిని ముట్టబోమని ప్రతినబూనుదాం.



నేటి నుంచే లక్ష్యానికి బీజం పడాలి

కాలాన్ని సరిగ్గా వినియోగిస్తే కాసుల వర్షం కురిపిస్తుందంటారు ఆర్థిక నిపుణులు. కాలం కంటే కాస్త ముందు కెళ్లి ఆలోచించే వాళు కాలానుగుణంగా వచ్చే మార్పులను జీర్ణించుకునేలా విజేతలవుతారు. నిర్ణీత గడువు ఉంటే నిర్దిష్ట సమయం లోపు గమ్యాన్ని చేరుకోవచ్చు. ఆదరబాదరగా, ఉన్న పళంగా, మెడ మీద కత్తి పెట్టినట్టు ఏ పని చేసినా దానిలో పరిపూర్ణత లోపిస్తుంది. కాలాన్ని సద్వినియోగం చేసుకోనంత కాలం డబ్బు, వనరులు, తెలివితేటలు, నైపుణ్యాలను వినియోగించుకోలేం.




వేకువజామున లేద్దాం..

మత్తు వదలరా... నిద్దుర మత్తు వదలరా... అనే గీతాన్ని గుర్తుకు తెచ్చుకొని వేకువజామునే నిద్రలేచే కొత్త అలవాటు చేసుకుంటే మంచిది దీంతో ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడం, మానసిక వ్యాధులను దూరం చేసుకోవచ్చు. మొదట్లో కొంత ఇబ్బందిగా అనిపించినా అలవాటయ్యాక అది మనకెంతో మేలు చేస్తుంది.



డైరీ రాయడం

డైరీ రాయాలని చాలా మంది కొత్త సంవత్సరంలో కొనుగోలు చేస్తారు. నెల రోజుల పాటు బాగానే రాస్తారు. రెండో నెల నుంచి ఏడాది ముగింపు వరకు డైరీ లోని పేజీలు ఖాళీగానే ఉంటాయి. డైరీ రాయడం మంచి అలవాటు. ఏ రోజు విషయాలను ఆరోజు డైరీలో రాసుకోవడంతో మన జ్ఞాపకాలను అక్షరరూపంలో నిక్షిప్తం చేసుకోవచ్చు.





సానుకూల దృక్పథం..

చిన్నపాటి సమస్యలతో కుంగిపోవడం మంచి లక్షణం కాదు. సమస్య వచ్చినప్పుడు పాజిటివ్‌గా ఆలోచించాలి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్న సంగతి మరవకూడదు. కష్టాలు ఎదురైనప్పుడు విజయం కోసం అన్వేషించాలి. ఆత్మీయులు, స్నేహితులతో చర్చించాలి. సానుకూల దృక్పథంతో ప్రత్నిస్తే విజయం తథ్యం.

2017 సంవత్సరం నిన్నటితో ముగిసింది. నేటి నుంచి 2018 సంవత్సరంలోకి అడుగుపెట్టాం. నూతన సంవత్సరాన్ని జీవితానికి అనుకూలంగా తీర్చిదిద్దికునేందుకు నడుం బిగిద్దాం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్యాలను చేరుకునేలా ముందుకు సాగుదాం. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం, కార్యసిద్ధి కోసం అహర్నిశలు పాటుపడడం, ఓటమి ఎదురైనా నిరాశ, నిస్పృహలకు గురి కాకుండా మరింత పట్టుదలతో ముందుకుసాగడమే విజయానికి నాంది అవుతుంది. కొత్త సంవత్సరంలో పాత అలవాట్లను విడనాలి. అందుకు తగినట్లు కార్యాచరణ రూపొందించుకోవాలి.

-నిజామాబాద్ డెస్క్

క్యాలెండర్

మనిషి బుద్ధితో పుట్టింది. దానితోనే పెరిగింది. బుద్ధి చేసే ప్రయోగాలన్నింటికీ ముడి సరుకుగా మారింది. చివరికు ఆ బుద్ధి జీవినే నడిపిస్తుంది. తేదీ, తిథి, వారం, నక్షత్రం ఏదీ కావాలన్నా మన చూపు క్యాలెండర్ వైపు మళ్లడం సహజంగా మారింది.

క్యాలెండర్ ఆవిర్భావం ఇలా..

ప్రతి ఉత్సవానికో చరిత్ర ఉటుంది. అలానే కొత్త ఏడాదికి ఉన్న చరిత్రను ఓసారి చూద్దాం. కొత్త సంవత్సర వేడుకలకు నాలుగు వేల ఏళ్ల చరిత్ర ఉంది. బాబిలోనియన్ల కాలం నుంచి ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. జనవరి ఒకటిన కొత్త ఏడాది ప్రారంభంగా భావిస్తూ జూలియస్ సీజర్ కాలం నుంచే మొదలైందని చరిత్ర చెబుతోంది. క్రీ.శ 46వ సంవత్సరంలో సీజర్



లిఖిత పూర్వకంగా క్యాలెండర్ తయారు చేయించాడు. పూర్వం నుంచి రెండు క్యాలెండర్లు ప్రాచుర్యంలో ఉండేవి. ఒకటి సూర్యమాన..అనగా సోలార్ అని అర్థం. రెండోది చంద్రమాన క్యాలెండర్... అనగా దీనిని లూనార్ పేరుతో పిలుస్తారు. జూలియస్ సీజర్ తయారుచేయించిన మొదటి కాలమాన పట్టిక సోలార్ క్యాలెండర్. ఈ క్యాలెండర్ ఆధారంగానే జనవరి 1న కొత్త సంవత్సరం ప్రారంభ దినంగా నేటికీ ఉత్సవాలు జరుగుతున్నాయి. తరువాత క్యాలెండర్ చరిత్రను పోప్-13వ గ్రెగరీ అనే మత బోధకుడు దానిని తిరగరాయించాడు. గ్రెగరీ ఆదేశాల మేరకు ఆలోసియస్ లిలియస్ అనే మేధావి అందరికీ ఆమోదయోగ్యంగా కొత్త క్యాలెండర్ రూపొందించాడు. సీజర్ క్యాలెండర్‌కు ఆయన సవరణలు చేసి దానిలో 365రోజులు, 12నెలలు, 52వారాలను చేర్చి... అదనంగా 1రోజు 'లీఫ్ ఇయర్'గా రూపొందించిన క్యాలెండర్‌ను తయారు చేశాడు.గ్రెగరీ గౌరవార్థం ఆ క్యాలెండర్‌ను 'గ్రెగోరియన్' క్యాలెండర్‌గా నామకరణం చేశారు. దీని ప్రకారంగానే యావత్ ప్రపంచం జనవరి 1న కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకుంటుంది.

Hurrah! We won the match

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

JUNIOR INTER ENGLISH

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



GRAMMAR

SILENT CONSONANTS

1) Kneel	2) Sight	3) Saw
4) Walk	5) Calm	6) Alms
7) Fight	8) Malign	9) Eight
10) Neighbour	11) High	12) Knees
13) Show	14) Hour	15) Frown
16) Answer	17) Dawn	18) Eighty
19) Soften	20) Night	21) Balm
22) Often	23) Foreign	24) Arms
25) Neighbour	26) Tomb	27) Dawn
28) Knife	29) Hour	
30) Column		
31) Wrote	32) Match	33) Hour
34) Poignant	35) Reign	36) Tomb
37) Laughter	38) Morning	39) Eight
40) Grow	41) Morning	
42) Growth	43) Down	
44) Neighbour	45) Warm	46) Saw
47) Custard	48) High	49) Chalk
50) Ought	51) Surprise	
52) Overwhelm	53) Tomorrow	
54) Yesterday	55) Sown	

PARTS OF SPEECH

1. She is the second Indian to achieve such a ranking, after Prakash Padukone in 1980, and the first Indian woman to do so
2. Though a bright student, Saina was unable to complete Intermediate as the grueling schedule left her with little time to attend classes.
3. Ah! It is raining heavily
4. It did not occur to the dear old lady that it' liberty entitled the passenger to walk down the middle of the road, it also entitled cabdriver to drive on the pavement ....
5. I don't want emissions to stay in the air ....
6. The two simplest and commonest words in any language are "yes" and "no".
7. Liberty is not a personal affair only, but' a social contract,
8. Children are a source of joy to the parents
9. Music draws the attention of everyone.
10. What do you mean?
11. Oh, don't be a fool.
12. Now take a look at me
13. Two other people saw you and started to talk
14. I left home, fairly early in life, as I wanted to pursue my studies in a different, larger town.
15. Ah. What a kingly jest was it to open they palm to a beggar to beg!
16. If I were to speak to my wife at home as carefully as I am speaking to you, she should think that I was going mad.
17. The teacher wrote something slowly on the board today.
18. Many people prefer to be takers rather than givers because they are selfish and greedy.
19. A multi facetedpersonality, Tagore was a writer, musician, painter and educationist.
20. It sounds simple but conveys a valuable message.
21. A little girl of just 12 tells us about a little old man's little game?
22. Yesterday afternoon, my mother took me up to London to see the dentist.
23. 'You've never forgotten what? 'my mother asked sternly.
24. At the tender age of eight, when most children of her age were still fast asleep, a little girl in Hyderabad would get up at 4 am.
25. In 2015 Saina was ranked No.1 in the world by the world Badminton Federation after she clinched the India open BWF super series.
26. A Child prodigy, Sarojini Naidu started writing poetry, early.
27. Sarojini Naidu was the first woman president of the Indian National congress.
28. Many people think that they would be happy if they had a lot of wealth.
29. The story traces the downfall of a man who is overcome by greed.
30. People quite often fight for the rights
31. On the Rule of the Road
32. We must prevent nature from saying farewell.
33. Let's firstly take part in the global debate.
34. "The medal is a short story that fills the reader with a sense of fear and suspense.
35. Almost four years have passed since the incident took place.
36. The rain in Spain Stays mainly in the plain
37. Viraj and mahaima loved each other
38. Whose is this book?
39. It is a costly dress
40. Simla is a cool place
41. There are many shops in our area
42. Parimala walked very fast to the office today
43. Jayakrishna calmliy entered the room
44. Come here now
45. Both srihan and srihith are fond of playing golf
46. He drinks neither tea nor coffee
47. I hurt myself
48. This is not my mobile
49. She is sick but active
50. Hurrah! We won the match

Mention the number of syllables in any four of the following words

1. family	2. Reign
3. One	
4. Alas	5. Natural
6. Greeting	7. Clearly
8. Arrive	9. Knit
10. Snow	11. Sharp
12. Perpetrate	13. Avidly
14. Relentless	15. Important
16. Pleasure	17. Freeze
18. Mould	19. Disconcerted
20. tournament	21. Friend
22. Eighteen	23. Synonym
24. Absolute	25. Agitate
26. Quick	27. Insolently
28. Knight	29. Tiger
30. Fuming	31. Measly
32. Googly	33. Moral
34. Ridiculous	35. Delightfully
36. mother	37. Friendly
38. Dictation	
39. Corporation	
40. Together	41. Moral
42. Praying	43. Arrive
44. Prepare	45. Widow
46. Forgo	47. Scrutiny
48. Stumping	49. Eye ball
50. Spurious	51. Staunch
52. Liberty	53. Friendliest

key

Silent consonants

1. Knee- k	2. Sight- gh
3. Saw- w	4. Walk- l
5. Calm- l	6. Alms- l
7. Fight- gh	8. Malign- g
9. Eight- gh	10. Neighbor- gh, r
11. High- gh	12. Knees- k
13. Show- w	14. Hour- h
15. Frown- w	16. Answer- w
17. Dawn- w	18. Eighty- gh
19. Soften- t	20. Hight- gh
21. Balm- l	22. Often- t
23. Foreigh- g	24. Arms- r
25. Neighbor- gh, r	26. Tomb- b
27. Dawn- w	28. Knife- k
29. Hour- h	30. Column- n
31.Wrote- w, e	32. Match- t
33. Hour- h	34. Poignant- n
35. Reign- g	36. Tomb- b
37. Laughter- gh, r	38. Morning- r
40. Eight- gh	41. Grow- w
42. Growth- gh	43. Down- w
44. Neighbour- gh, r	45. Warm- r
46. Saw- w	47. Custard- r
48. High- gh	49. Chalk- l
50. Ought- gh	51. Surpise- r, e
52. Overwhelm- h	53. Tomorrow- w
54. Yesterday- y, r	55. Sown- w

PARTS OF SPEECH

1. She-Pronoun, Second - Adjective, in-preposition, and-Conjuction
2. Though - conjuction, Saina-Noun, left-verb, little-Adjective
3. Ah-Interjection, heavily-Adverb
4. Occur-verb, liberty-noun, down-preposition, middle-Adjective, on-preposition
5. want-verb, in-preposition
6. commonest-Adjective, language-noun
7. Affair-noun, But-conjuction
8. Are-verb
9. Draws-verb, everyone-pronoun
10. You-pronoun
11. Fool-Adjective
12. Now-Adverb
13. Two-Adjective and-conjuction
14. Home-noun, in-preposition, wanted-verb, larger-Adjective
15. Ah-interjection, kingly.......-Adverb, was-verb
16. were-verb, at-preposition, as-conjuction, you-pronoun, mad-Adject
17. wrote-adjective, slowly-adverb, today-Adverb
18. Many-pronoun, prefer-verb, rather-Adverb, because-conjuction selfish-Adjective
19. Faceted-Adjective, personality-noun, musician-noun
20. Sounds-verb, Simple-Adjective, conveys-verb, valuable-Adjective
21. Just-Adjective, about-preposition, little-Adjective
22. yesterday-Adverb, my-adjective, See-verb
23. Never-adverb, what-pronoun, my-adjective, sternly-adverb
24. Tender-Adjective, most-adverb, still-adverb, asleep-adjective
25. Ranked-verb, world-noun, clinched-verb
26. prodigy-noun, poetry-noun, early-adverb
27. first-Adjective, woman-noun
28. many-adverb, think that-verb, if-conjuction, wealth-noun
29. downfall-noun, who-pronoun, overcome-verb
30. quite often-adverb, the-adjective
31. on-preposition, rule-noun
32. must-verb, nature-noun, farewell-noun
33. firstly take-adverb, global-noun
34. short-adjective, fills-verb, with-preposition, fear-verb
35. Almost-Adjective, passed-verb, incident-noun
36. rain-noun, spain stays mainly-adverb, plain-noun
37. Each other-adverb
38. whose-pronoun
39. costly-adverb
40. cool-adjective
41. many-adverb
42. very fast-adverb today-noun
43. calmiy-Adverb
44. here now - adverb
45. both-pronoun, and-conjuction
46. neither-conjuction, nor-conjuction
47. myself-pronoun
48. This-pronoun
49. but-conjuction
50. Hurrah!-Interjection

Syllables

1. family-3	2. reign-3
3. One-1	4. Alas-2
5. Natural-3	6. Greeting-2
7. Clearly-2	8. Arrive-2
9. Knit-1	10. Snow-1
11. Sharp-1	12. Perpetrate-4
13. Avidly-3	14. Relentless-3
15. Important-3	16. Pleasure-2
17. Freeze-1	18. Mould-1
19. Disconcerted-4	
20. tournament-3	
21. Friend-1	22. Eighteen-2
23. Synonym-3	24. Absolute-3
25. Agitate-3	26. Quick-1
27. Insolently-4	28. Knight-1
29. Tiger-2	30. Fuming-2
31. Measly-2	32. Googly-2
33. Moral	
34. Ridiculous-4	
35. Delightfully-4	36. mother-2
37. Friendly-2	38. Dictation-3
39. Corporation-4	40. Together-3
41. Moral-2	42. Praying-2
43. Arrive-2	44. Prepare-2
45. Widow-2	46. Forgo-2
47. Scrutiny-3	48. Stumping-2
49. Eye ball-2	50. Spurious-3
51. Staunch-1	52. Liberty-3
53. Friendliest-3	

ఇందూరు సిటీ

ntnews.com ntnizamabad.com

బడిలోనే భవిష్యత్తుకు పునాది

నిజామాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ: బడిలోనే విద్యార్థుల భవిష్యత్తు పునాది పడుతుందని నగర మేయర్ ఆకుల సుజాత అన్నారు. నగరంలోని గాయత్రీనగర్‌లో ఉన్న కిడ్స్ ఫ్యూచర్ స్కూల్ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి మేయర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులకు చక్కని విద్యను అందిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. అనంతరం మేయర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పెండం కార్తీక్, ఫ్లోర్‌లీడర్ ఎను గందుల మురళీ, గంట్యాల ప్రసాద్, ఉపాధ్యాయులు దీపిక, సిద్ధార్థ, దుర్గ, సారిక, రజిని, నవల సౌందర్య, స్నేహప్రియ పాల్గొన్నారు.





మేయర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ఖలీల్‌వాడీ: తెలంగాణ వైద్యారోగ్య ఉద్యోగుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు , రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఎమ్మెల్యే నివాస గృహంలో తెలంగాణ వైద్యారోగ్య ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గణపురం వెంకటేశ్వర్లు చేసిన విన్నపం మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, వేతనాల పెంపుదలతో పాటు రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగోన్నతి, ఖాళీ భర్తీ తదితర సమస్యలను పరిష్కారిస్తానని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ చిట్టిబాబు, ఉపాధ్యక్షుడు స్వామిసులోచన, సంయుక్త కార్యదర్శి సి.రాజేందర్, ఎం. గంగాధర్, ఈసీ మెంబర్లు శ్రీనివాస్, రవిగౌడ్, పి.స్వామి, సోమశేఖర్, సల్మాన్‌రాజ్, సత్యనారాయణ, రాము పాల్గొన్నారు.

ఘనంగా 'మన జిల్లా మహా పడిపూజ'



మార్కండేయ ఆలయంలో పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు

వినాయక్‌నగర్ : అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జిల్లా కమిటీ ఇందూరు ఆధ్వర్యంలో నగరంలోని మార్కండేయ మందిరంలో 'మన జిల్లా మహా పడిపూజ'ను మాలధారులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి గోపూజ, ధ్వజారోహణం, మహాగణపతి హోమం, మహా అభిషేకం, మహా దివ్య పడిపూజ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అయ్యప్ప దీక్షా పరులకు భిక్ష, భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బల్యాపల్లి సుబ్బారావు, లోల రాజేందర్, నగేశ్ శర్మ, రాజు దేశ్‌పాండే, ఎస్ఆర్ సత్యపాల్, పద్మశాలీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ పుష్కర సంబురం



ఆలయంలో పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు

వినాయక్‌నగర్: నగరంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పుష్కర సంబురం నిర్వహించారు. ప్రస్తుత పాలక వర్గం ఎన్నికై ఆదివారంతో 12 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పార్థివ లింగార్చన వాసవి కన్యకాపరమేశ్వరి మాతకు పాలకవర్గ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కొండ వీరశేఖర్‌గుప్తా, ఉపాధ్యక్షులు గజవాడ నరేందర్ గుప్తా, టి. శ్రీనివాస్ గుప్తా, మోటూరి వెంకటేశం గుప్తా, చెన్న గంగరత్నం, ప్రధాన కార్యదర్శి పార్శి మహేశ్వర్ గుప్తా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ విజేతలకు అభినందనలు

నిజామాబాద్ స్పోర్ట్స్: రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు వివిధ అంశాల్లో మెరుగైన ప్రతిభను ప్రదర్శించి పతకాలు సాధించడంతో జిల్లా క్రీడా సంఘం ఆధ్వర్యంలో విజేతలను ఆదివారం అభినందించారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన స్విమ్మింగ్ పోటీల్లో జిల్లా స్విమ్మర్లు ప్రతిభ చాటి పతకాలు సొంతం చేసుకున్నారు. బాలికల విభాగంలో అమూల్య 1500మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో రజతం, 200మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో కాంస్యం, 50, 100మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో కాంస్య పతకాలు, 400,100మీటర్ల ఫ్రీస్టైల్ రిలేలో రజతం, మిడ్లే రిలేలో కాంస్య పతకాలను సాధించగా ఫాతిక అయామిన్ 400మీటర్ల వ్యక్తిగత మిడ్లేలో కాంస్యం, 200మీటర్ల బటర్‌ఫ్లైలో రజతం, 400,100మీటర్ల ఫ్రీస్టైల్ రిలేలో రజతం, మిడ్లే రిలేలో కాంస్య పతకాలు సాధించింది. అదేవిధంగా కె.శ్వేత 50మీటర్ల బటర్‌ఫ్లై, 100మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో కాంస్యం, ఫ్రీస్టైల్ రిలేలో రజతం, మిడ్లే రిలే కాంస్య పతకాలు సాధించింది. ఎ.శ్రావ్య 200మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రజతం, ఫ్రీస్టైల్ రిలేలో రజతం, మిడ్లే రిలేలో కాంస్య పతకాలు సాధించింది. రెండో గ్రూపులో ఎం.రిషీక, వి.సంజన, తన్విరెడ్డి, రితిక ఫ్రీస్టైల్ రిలేలో స్వర్ణ పతకాలు గెలుచుకున్నారు. నాల్గో గ్రూపులో ఎం.రిషీక 50మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో, 100మీటర్ల ఫ్రీస్టైల్ రిలేలో స్వర్ణ పతకాలు గెలుచుకుంది. సీహెచ్.అక్షర 50మీటర్ల ఫ్రీస్టైల్, 50మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో కాంస్య పతకాలు గెలుచుకుంది. అనుమోల్ 50మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో కాంస్య పతకం గెలుచుకుంది. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం స్థానిక డీఎస్ఏ స్విమ్మింగ్‌పూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా క్రీడల అధికారి ముత్తెన్న హాజరై విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లాకు అత్యధిక పతకాలు సాధించడం గర్వకారణమని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి జిల్లా కీర్తిని చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గడిల శ్రీరాములు, జి.మహిపాల్‌రెడ్డి, సంఘం బాధ్యులు సుశీల్ కేడియా, నిశీత రాజు, రాగిని తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న ముత్తెన్న, సభ్యులు

నేడు 'ప్రజావాణి' రద్దు

కలెక్టరేట్: నగరంలోని ప్రగతిభవన్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం సోమవారం సెలవు దినంగా ప్రకటించడంతో ప్రజావాణిని రద్దు చేశామని అన్నారు. తిరిగి ప్రజావాణి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

'డయల్ యువర్ సీపీ' కార్యక్రమం రద్దు

నిజామాబాద్ క్రైం: ప్రభుత్వం సోమవారం సెలవు దినంగా ప్రకటించడంతో నేటి డయల్ యువర్ సీపీ కార్యాక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు సీపీ కార్తికేయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తామని అన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

ఎల్లమ్మగుట్ట: స్నేహసొసైటీ పాఠశాలలో మాధవి రెడ్డి జయంతిని పురస్కరించుకొని వారి తల్లిదండ్రులు మానసిక వికలాంగులకు విద్యా సామగ్రిని ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీవీ రమణారెడ్డి, లక్ష్మీదేవి, స్నేహ సొసైటీ కార్యదర్శి సూరి సిద్ధయ్య, ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సిబ్బంది లక్ష్మి, నిర్మల, సబియ పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

శ్రీరాంసాగర్ కాలువలకు

కొనసాగుతున్న నీటి విడుదల



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

మెండోరా : శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి కాలువలకు నీటి విడుదల కొనసాగుతోందని ఏఈఈ మహేందర్ తెలిపారు. ప్రధాన కాకతీయ కాలువకు 5500, సరస్వతీ కాలువకు 500, లక్ష్మి కాలువకు 300, గుత్ప అలీసాగర్ ఎత్తిపోతల పథకాలకు 315 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 1087.70 అడుగులు కాగా 75.465 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 90.313 టీఎంసీలు కాగా ఆదివారం సాయంత్రానికి 1076.70 అడుగులు 43.701 టీఎంసీల నీటి నిల్వ ఉంది.

జెన్‌కోలో కొనసాగుతున్న విద్యుత్తు ఉత్పత్తి

పోచంపాడ్ గ్రామంలో ఉన్న తెలంగాణ జెన్‌కో కేంద్రంలో కాకతీయ కాలువ నీటి విడుదలతో మూడు టర్బయిన్ల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్నట్లు డీఈ ఓఅండ్ ఎమ్ జె.శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. 5500 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 16.98 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి జరుగుతున్నట్లు డీఈ తెలిపారు. ఈ సీజన్ మొత్తంలో 21.6236 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి జరిగినట్లు ఆయన వివరించారు.

ఎస్సారెస్పీపై పర్యాటకుల సందడి

మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌ను ఆదివారం పర్యాటకులు పెద్ద ఎత్తున సందర్శించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు ప్రాజెక్ట్‌ను సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారులు, మహిళలు నెహ్రూ పార్కులో ఆడి పాడి ఆనందంగా గడిపారు. దిగువన జల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని విద్యార్థులు, యువతీ, యువకులు సందర్శించారు.



ప్రాజెక్టుపై విద్యార్థుల బృందం

20 సంవత్సరాలుగా నూతన సంవత్సర వేడుకలు

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ : నూతన సంవత్సర వేడుకలు 20 సంవత్సరాలుగా కుటుంబ సమేతంగా దాదాపు పది కుటుంబాల వారు వినాయక్‌నగర్, హౌసింగ్‌బోర్డు కాలనీ సంతోషంగా జరుపుకుంటున్నారు. వివిధ వృత్తుల్లో స్థిరపడిన ఈ పది కుటుంబాలు ఒక కుటుంబంలాగా మెదులుతూ కష్టసుఖాల్లో తోడు, నీడగా నిలుస్తూ కాలనీకి ఆదర్శంగా నిలుస్తున్నారు. 1998లో ప్రారంభమైన ఈ వేడుకలు ఈ సంవత్సరం 2017 నాటికి 20 సంవత్సరాలు పూర్తయ్యాయి. పిల్లాపాపలతో, ఆట పాటలతో సరదగా గడిపారు. కార్యక్రమంలో ఆదె లావణ్య, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కరుణ రాజేశ్, ప్రసన్న, వెంకటేశ్, బలవంతరావు, అనిత, రమణ, ఉమ, తదితరులు పాల్గొన్నారు.



న్యూఇయర్ వేడుకల్లో పది కుటుంబాల సభ్యులు

బ్రాహ్మణ సంక్షేమానికి కృషి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ సభ్యులు

వినాయక్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమానికి నిరంత రం కృషి చేస్తోందని మన బ్రాహ్మణ సమాజం జిల్లా అధ్యక్షుడు జనగామ చంద్రశేఖర శర్మ అన్నారు. నగరంలోని గీతాభవన్‌లో మన బ్రాహ్మణ సమాజం క్యాలెండర్ ఆదివారం ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమం కోసం రూ. 200 కోట్ల నిధులను కేటాయించిందని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి అరుణ శర్మ, దిలీప్, శశికాంత్ జోషి, శ్రీదేవి, కాంత్ రావు, అశ్విన్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణవేణి పాల్గొన్నారు.

అంతర్జాతీయస్థాయి క్రీడలకు జిల్లా విద్యార్థుల ఎంపిక





అంతర్జాతీయస్థాయి ఫిస్ట్‌బాల్ టోర్నీకి ఎంపికైన శ్రావణి, వినీత, ప్రశాంత్, అరవింద్

జక్రాన్‌పల్లి: అంతర్జాతీయస్థాయి ఫిస్ట్‌బాల్ టోర్నీకి జిల్లా విద్యార్థులు ఎంపికయ్యారు. మండలంలోని పడకల్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు శ్రావణి, వినీత, ప్రశాంత్, అరవింద్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రామారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. వీరు డిసెంబర్ 27 నుంచి 30 వరకు హైదరాబాద్‌లోని పల్లవి మోడల్ స్కూల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి టోర్నీలో పాల్గొని ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి అంతర్జాతీయ స్థాయికి ఎంపికైనట్లు వివరించారు. జూలై నెలలో లాస్ ఏంజిల్స్ అమెరికాలో నిర్వహించే అంతర్జాతీయ స్థాయి టోర్నీలో పాల్గొంటారని తెలిపారు. వీరిని సర్పంచి సునీత, ఎంపీటీసీ సుజాత, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి జిల్లాకు, రాష్ట్రానికి మంచిపేరు తేవాలని సూచించారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: జిల్లా పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఆదివారం ఆయన చాంబరులో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, 'పది'లో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కమలాకర్ రావు, ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జలేందర్, నాయకులు వెంకటేశ్‌గౌడ్, పురుషోత్తం, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

శివయ్యకు ఉత్తమ రైతు అవార్డు

సేంద్రియ సాగుతో ఆదర్శంగా నిలుస్తున్నాడని మంత్రుల అభినందన



హైదరాబాద్‌లో యువరైతు శివయ్యకు అవార్డు అందజేస్తున్న రాష్ట్ర మంత్రులు ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాసరెడ్డి, హరీశ్‌రావు

బోధన్ రూరల్: మండలంలోని హున్సా గ్రామానికి చెందిన యువ రైతు శివయ్య ఉత్తమ రైతు అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును ఆదివారం హైదరాబాద్‌లోని వ్యవసాయ యూనివర్సిటీలో రాష్ట్ర మంత్రులు ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాసరెడ్డి, హరీశ్‌రావు శివయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి అభినందించారు. చిన్న వయస్సులోనే తోటి రైతులకు ఆదర్శంగా నిలిచే విధంగా సేంద్రియ సాగు చేసి అధిక దిగుబడి సాధించారు. దీంతో ఆయనను ఉత్తమ రైతు (రైతు రత్న) అవార్డుకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఏడుగురికి ఉత్తమ పోలీసు సేవా పతకాలు

నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి: పోలీసుశాఖలో విశిష్ట సేవలందించిందునకు జిల్లాకు చెందిన ఏడుగురికి ఉత్తమ పోలీసు సేవా పతకాలు దక్కాయి. పోలీసుశాఖ, ప్రత్యేక పోలీస్ విభాగం, అగ్నిమాపక శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పథకాలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ త్రివేది ఈ మేరకు జీవో నం 136ను ఆదివారం విడుదల చేశారు. జిల్లా నుంచి జి.లక్ష్మారెడ్డి (హెడ్ కానిస్టేబుల్ ఏడో బెటాలియన్ డిచ్‌పల్లి), టి.శేషు కుమార్ (ఆర్మ్‌డ్ రిజర్వ్ ఎస్సై నిజామాబాద్), తాజిద్ అహ్మద్ (ఆర్మ్‌డ్ రిజర్వ్ ఎస్సై నిజామాబాద్), ఆర్.నర్సింహులు(ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ నిజామాబాద్), గౌరం సురేశ్(ఏసీబీ కానిస్టేబుల్ నిజామాబాద్), కె.విఠల్ (లీడింగ్ ఫైర్‌మెన్ నిజామాబాద్), జి.గంగారామ్(ఫైర్‌మెన్ ఆర్మూర్) ఎంపికయ్యారు. సేవా పతకాల ఆధారంగా వీరికి నెలకు, మొత్తంగా కొంత మొత్తాన్ని చెల్లిస్తారు. వారికి పతకాలను అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇక వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్తు

ఎస్ఈ ప్రభాకర్



పోచంపాడ్ ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ

మెండోరా : వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరాను డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి అమలు చేస్తున్నామని ఎస్ఈ ప్రభాకర్ తెలిపారు. మండలంలోని పోచంపాడ్ ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న 33/11 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.... డిసెంబర్ 31 అర్ధరాత్రి నుండి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాను సారం 24 పంటల పాటు నిరంతర విద్యుత్తు సరాఫరా చేస్తామన్నారు. ఇప్పటికే గ్రామాల్లోని గృహావసరాలకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్నారు. నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలోని రైతుల పంట పొలాలకు రెండు రోజుల నుంచి ప్రతి సబ్‌స్టేషన్‌లో త్రీఫేజ్ విద్యుత్తు ట్రయల్‌రన్ చేసినట్లు తెలిపారు. ఎక్కడా లో వోల్టేజీ సమస్యలు తలెత్తవని అన్నారు. గ్రామాల్లోని రైతులు రాత్రుళ్లు పొలాల వెంట వెళ్లి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు. రైతులకు కావాల్సిన విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని అన్నారు.

ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి



ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు యోగా శిక్షణ ఇస్తున్న దృశ్యం

ధర్పల్లి: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రామ్ అధికారి వలంటీర్లకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వలంటీర్లు మండలంలోని చల్లగర్గె గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ఏర్పాటు చేశారు. దీంట్లో భాగంగా శిబిరంలో ఆరవ రోజైన ఆదివారం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు యోగా శిక్షణ ఇచ్చారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వలంటీర్లు గ్రామస్తులకు సూచించారు. సర్పంచి మగ్గిడి రాజు, అధ్యాపకులు ప్రసన్నజ్యోతి, హరిత, గ్రామస్తులు పాల్గొన్నారు.


తాగు నీటి సరఫరాకు అంతరాయం

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: నగరంలోని రైల్వేకమాన్ వద్ద వాటర్ పైపులైన్‌కు లీకేజీ దృష్ట్యా సోమ, మంగళ, బుధవారాల్లో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ జాన్ శామ్‌సన్ తెలిపారు. పైపులైన్‌కు లీకేజీ కావడంతో మరమ్మతులు చేయడానికి మూడు రోజులు పడుతుందని అన్నారు. మారుతీనగర్, నీలకంఠ నగర్, పాములబస్తీ, కంఠేశ్వర్, ఎల్లమ్మగుట్ట, హమాల్‌వాడీ, గౌతంనగర్, ఎన్జీవోస్ కాలనీ, చంద్రశేఖర్ కాలనీ, సుభాష్‌నగర్, తారకరామనగర్, పీఆర్ కాలనీ, ఆదర్శనగర్, గంగాస్తాన్, ఇందిర ప్రియదర్శిని కాలనీల్లో నీటి సరఫరా ఉండదన్నారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు..

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
మాముళ్ల మత్తులో ఆబ్కారీ కారులు





బెల్టు షాపు వద్ద కుప్పలుగా పడి ఉన్న ఖాళీ మద్యం సీసాలు, వాడిలోని బెల్టు షాపు వద్ద పేర్చిన ఖాళీ మద్యం సీసాలు

ధర్పల్లి: అక్రమ ధనార్జనే ధ్యేయంగా లిక్కర్ యజమానులు రెచ్చిపోయి బెల్టు షాపులే తమ అడ్డాలుగా చేసుకుని అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారు. నిబంధనల ప్రకారం లైసెన్సు కలిగిన మద్యం షాపుల్లోనే ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరల ప్రకారం మద్యం విక్రయించాలి. కానీ వైన్స్ షాపుల యజమానులు అక్రమార్జనకు తెరలేపి బెల్టు షాపుల ద్వారా మద్యాన్ని విక్రయిస్తూ మద్యం ప్రియుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తు తమ జేబులు నింపుకుంటు రూ. కోట్లు గడిస్తున్నారు. బెల్లు షాపుల్లో ఇష్టం వచ్చినట్లు ఒక్కో బాటిల్‌పైన రూ. 5 నుంచి రూ. 20 వరకు అధిక ధరలు వసూలు చేస్తున్నారని మద్యం ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అబ్కారీ శాఖవారు నిరంతంరంగా దాడులు నిర్వహించి అడ్డుకట్ట వేయాల్సి ఉన్నా మాముళ్ల మత్తులో ఏమీ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

గ్రామ గ్రామాన బెల్టు షాపులు..

మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్టు షాపులు వెలిసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నాయి. గ్రామగ్రామాన బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలిసిన ఆబ్కారీ అధికారుల దృష్టి పెట్టకపోవడం విచిత్రంగా ఉంది. గ్రామాల్లో కిరాణా దుకాణాల మాదిరి బెల్టు షాపులు విచ్చల విడిగా వెలిసి మద్యం విక్రయిస్తుండడంతో గ్రామాల్లో తాగుబోతుల ద్వారా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బెల్టు షాపుల ద్వారా విచ్చల విడిగా ఆదాయం వస్తుండడంతో రూ. లక్షల్లో వేలం పాట పాడి మరి బెల్టు షాపులను దక్కించుకుంటున్నారు. మండలంలోని హోన్నాజిపేట్ గ్రామంలో బెల్టు షాపు వద్ద ఉన్న కాలి మద్యం బాటిళ్లనే చూస్తేనే అర్థమవుతోంది. బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో అర్థమవుతోంది. ఇప్పటికైనా ఆబ్కారీ అధికారులు స్పందించి గ్రామాల్లో విచ్చల విడిగా నెలకొన్న బెల్టుషాపులను అరికట్టి, మద్యం అధిక ధరలకు విక్రయించకుండా చూడాలని మద్యం ప్రియులు కోరుతున్నారు. ఈ విషయమై భీంగల్ ఎక్సైజ్ సీఐ శ్యామ్‌కుమార్‌ను వివరణ కోరగా బెల్టు షాపులపై దాడులు నిర్వహిస్తూనే ఉన్నామని, చాలా కేసులు కూడా వేశామని అన్నారు. గ్రామస్తులు బెల్టు షాపులపై సమాచారం అందించాలని, గ్రామాల్లో దాడులను మరింత ముమ్మరం చేసి బెల్టు షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

నూతన సంవత్సర శుభాకాంక్షలు

LAND FOR SALE

హైదరాబాద్ నుండి నాగ్‌పూర్ హైవేకు 40 నుండి 60 KMల దూరంలో 5, 10, 15, 20, 25, 60 ఎకరాలు. వ్యవసాయం, ఫామ్‌హౌజ్, ఇండస్ట్రీయల్ వెంచర్స్‌కు అనుకూలమైన భూములు అమ్మకమునకు కలవు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

సంప్రదించండి: చెలుకుపల్లి అశోక్ రెడ్డి

Ph: 9652535757 9618012936

★స్పాట్ జాయినింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పార్ట్ టైం & ఫుల్ టైం అద్భుతమైన అవకాశం ఉపయోగించుకోండి. M/F Age: 20years + Ph: 8333862650/ 7013754623

NT: 192200

★అంజని వాటర్ ప్రూఫింగ్ బాత్ రూమ్స్, సైడ్‌వాల్స్, ట్యాంక్స్, వాటర్ రూఫ్స్, స్లాబ్స్, సంప్స్ ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 8074400114.

NT: 192199

★1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's Pipe Cleaner వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాప్‌లలో లభించును. ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972

NT: 195319

★యాదాద్రిలో 699 రూ||కే చ||గ|| (ఫిక్స్) 300/500 గ|| ఫ్యాంల్యాండ్స్ (ఫ్రీ రిజి|| + 10సం|| ఫ్రీ ప్లాంటేషన్) మోత్కూర్ రోడ్, WGL హైవే, క్లి|| టై||. Ph: 9000744158/ 9000202540

NT: 195319

★Home Q. in Best Property Site. Our Client Plots. Yadagirigutta & Shamshabad EMI 4500/- our Another Site Ads Q. in Buy/Sale anywhere, Happy new year. Ph: 7989849154

NT: 195319

★యాదగిరిగుట్ట సైదాపురం YTDA Layout "V.B.Gardens" తక్కువ ధరలో స్థలాలు R.P. ఎస్టేట్స్ Ph: 8179910567/ 9000181116

NT: 195319

★తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట దగ్గర్లో Hyd-Wgl హైవే ఫేసింగ్‌లో కమర్షియల్ & రెసిడెన్షియల్ అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. స్వా|| రి|| లిమిటెడ్ ప్లాట్స్. Cont: 7995593196, 9949388681

NT: 195319

★SGV గ్రూపు ఆఫ్ కం||ల్లో పర్మినెంట్/టెంపరరీగా పనిచేయుటకు A|| సూ|| వై||, హెల్పర్స్, కం|| ఆపరేటర్స్, టెలికాలర్స్ (M/F) కావలెను. జీ|| 13-17K, రూం+మీల్స్ ఫ్రీ. Q: 7th- డిగ్రీ వ: 18-40 సం||. Ph: 7386391353

NT: 195319

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రో|| మాన్పించవచ్చు. సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666.

NT: 195319

★ఇబ్రహీంపట్నం "HMDA అప్రూవ్డ్ PLOTS" ORR రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గరలో "Dream City-2" అతి తక్కువ ధరకే "EMI"లో కలవు. 70%లోన్ సౌకర్యం. Ph: 8522011414/ 8328344329.

NT: 194285

★జనగాం సిటీలో 1000 చ||గ||ల ప్లాటు 15 లక్షలకే అమ్మకం. చుట్టూ ఫెన్సింగ్‌వేసి ఇవ్వబడును మరియు మా సంస్థలో స్లీపింగ్ పార్ట్‌నర్‌గా పెట్టుబడులు పెట్టి అధికలాభం పొందవచ్చును. సంప్ర||. Ph: 9133391545/ 7729022999.

NT: 194285



★Wanted Marketing Executives for General Insurance Broking Company in Telangana All Districts. Send your Resume to Voloinsurance@gmail.com or Cont: 9391612333/9440280660.

NT: 195155

★న్యూ సిటీ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు న్యూ సిటీ షాద్‌నగర్ యందు ప్లాట్లు కొనండి. గ|| 2000/- లకు మాత్రమే, పర్ఫెక్ట్ వాస్తు అన్ని సౌకర్యములతో లేఅవుట్లు కలవు. Ph: 9963028612

NT: 195121

★నూతన సంవత్సర శుభాకాంక్షలతో... Dr.BRV రాజేంద్రన్ బొప్పాస్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్, JEG ఫిజియో హోం సర్వీస్, DSNR, Hyd. Since 2001. Ph: 9848569337

NT: 195121

★మీ ఇంట్లోనే డిజిటల్ క్లాస్ రూమ్, CBSE, ICSE, STATE సిలబస్ LKG to 10th క్లాస్ & ఇంటర్మీడియట్, కేవలం రూ. 1000/- మాత్రమే హోం ట్యూషన్. DSNR, Hyd. Ph: 9848569337

NT: 195121

★మీన్స్ ఛారిటబుల్ ఓల్డేజ్ హోమ్స్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 9346029991

NT: 189824

★బంగారం విడిపించబడును. బ్యాంకుల్లో, మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి కొనబడును. Ph: 9618741767

NT: 189824

★స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ P/F 250-500, కంపెనీల్లో హెల్పర్స్, సె||గార్డ్స్ M/F కావలెను. Ph: 8639619035/ 7659892230

NT: 189824

★బ్యాంకులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. Ph: 7675065399

NT: 189824

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th to 10th, ITI, ఇంటర్, S: 18K TO 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరంలేదు. Ph: 9502428163/ 7793973822

NT: 189824

★నాగోల్ మెట్రోస్టేషన్, బండ్లగూడ దగ్గరలో 4 లైన్స్ మెయిన్‌రోడ్ , గేటెడ్ కమ్యూనిటీ, డీలక్స్, INDP హౌసెస్ 85% బ్యాంక్ లోన్. సంప్ర: Ph: 7672010980/ 9502364183

NT: 194981



JB'S SERENE CITY

540 Acres@Ibrahimpatnam
Near Adibatla, on Sagar Highway
LP. NO. 000045/LO/PLG/HMDA/2017
Lp. No. 000071/LO/PLG/HMDA/2017
Beside gurunanak Institutions
Approved Open Plots
WITH BANK LOANS
9392748241

★నూతన సంవత్సర శుభాకాంక్షలు: PVR సెక్యూరిటీ సర్వీసెస్ స్త్రీ/పు.లు జీ: 10 to 20 వేలు, హౌ|| కీపింగ్ -11వేలు. 8గం||లు - 12వేలు, Qly 0 to డిగ్రీ. Ph: 9989537007

NT: 194981

★హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్ మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీ మిత్ర, గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. (నో Brokers). Ph: 7989080956/ 9666912111

NT: 194981

మార్కెటింగ్ సిబ్బంది కావలెను

★Hyd కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్ మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wives, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం, స్వయంగా సంప్రదించండి. Ph : 9182642250. www.dipalisuperstores.com.

NT-194063

★ BB Nagar HMDA Open Plots, Opp: Side of NIMS Hospital, Bank Loans available, 1 Km from Rly Station, Cont: 9492909249/ 7893176622.

NT-194065

★కరీంనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారిలో వేగేశ్వరీ కాలేజ్ దగ్గర్లో 605 గ|| స్థలం కేవలం 8 లక్షలు మాత్రమే. Ph: 9908315760/ 7702510312.

NT-194064

★మధ్య తరగతి వారికి శుభవార్త: 36 నెలల సులభ వాయిదాల్లో ప్లాట్లు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt. Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాటు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి, సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2 గ్రా|| బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రాం, బంగారం పొందండి, ప్రతిరోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. Ph: 9848948919.

NT-194063

PLOT FOR SALE

"నేటి పెట్టుబడి రేపటి బంగారు భవిష్యత్తుకి నిధి"

గజం 3000 EMI కలదు

శ్రీశైలం హైవే ఆమన్‌గల్ దగ్గర పెద్దాపూర్‌లో హైవే ఫేసింగ్‌కు ఆనుకొని DTCP అప్రూవ్డ్ & యాదగిరిగుట్ట పాత లక్ష్మీనరసింహ గుడికి దగ్గరలో లేఅవుట్‌లో ప్లాట్స్ కలవు. ప్లాట్‌తో పాటు మలబార్ మొక్కలు ఉచితంగా ఇవ్వబడును.

Cont : 8885731233 9948033142

YADADRI PLOTS

Surendrapuri -1KM
Yadadri Temple -2KM
Yadadri MMTS -1KM
WGL-H/W -0.5KM
Per Sq.Yd
Rs.3999/-
99499 73873

★జై దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో. గంగపుత్ర, బెస్త, గూండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985.

NT-195084

★489/-కే గజం అతివేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేలో ఫార్మాసిటీ & రీజనల్ రింగ్ రోడ్డుకి దగ్గరలో 100 ఎ||, అన్ని డె||తో ఫామ్ ప్లాట్స్ కలవు. Ph: -7799864445, 8328435107.

NT-195084

★SC మాల, మాదిగ వివాహ సంబంధాలకై 4x6 సైజ్ ఫోటో & వివరాలను 7981782162 నెంబర్‌కు వాట్సాప్ చేయండి. వివరాలకు సంప్ర||

NT-195084

★త్రాగేవారికి తెలియకుండా మందు మాన్పించబడును. నత్తి, డిప్రెషన్, సెక్స్, ప్రేమ సమస్యలకు అద్భుత పరిష్కారం, చైల్డ్ సైకాలజీ కూడా. Ph: 9246377553.

NT-195084

★మీ ప్లాట్లపై రెంటు హైదరాబాద్ దగ్గరలో చౌటుప్పల్ చిట్యాల, భువనగిరి దగ్గరలో ప్లాటు కొని 10 సం|| రెంటు పొందండి. బుల్స్ ఫామింగ్ Pvt.Ltd. Ph: 9000919675.

NT-195445

★ప్లాటు ఫ్రీ KCR Jana Chit Fund Pvt. Ltd. కంపెనీలో రూ. 25000 చిట్టి నుండి 10 లక్షల చిట్టి వేసి 121 చ.గ. నుండి ఎకరా వరకు ఫ్రీగా పొందండి. రిజి|| డెవలప్‌మెంట్ చార్జెస్ అదనం, ఏజెంట్లు కావలెను. Ph: 9000919675.

NT-195445

★ఆదిబట్ల ORR, Nr. కలెక్టరేట్ Fully Developed HMDA Plot @ 4999/- & శ్రీశైలం హైవే ఫేసింగ్ ఆమన్‌గల్, DTCP Plots@2999/-, Ph: 9849597939.

NT-195445

HAPPY NEW YEAR 2018

ప్రపంచస్థాయి దివ్యక్షేత్రముగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట మరియు పర్యాటక కేంద్రముగా రూపుదిద్దుకుంటున్న భువనగిరి ఖిల్లా దగ్గర HMDA & DTCP & YTDA Approved ప్లాట్లు BANK LOAN సౌకర్యంతో కలవు.

Subhakara PROPERTIES INDIA PVT. LTD.

MEENESH GOUD
డైరెక్టర్
9010708466

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ|| 4,80,000/-కే **DTCP** అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. లోన్ : Ph: 8340806578.

NT-195445

★సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! అయినచో మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988.

NT-195445

★స్వయం ఉపాధి శిక్షణ : మన ఊరు, మన వస్తువులు, అన్ని రకాల చేతి పనులు నేర్పబడును. మీ ఇంటి వద్దకే పని ఇవ్వబడును. సంప్ర-Hyd-8074094100.

NT-195153

★ఏజెంట్స్ కావలెను: తీర్థ యాత్రలకు వెళ్లడానికి ప్రయణికులను సమకూర్చే ఏజెంట్లు/బ్రోకర్స్ కావలెను. సంప్ర- 7702108471/ 9440734701.

NT-195153

★పేపర్ ప్లేట్ మెషిన్స్ కొత్తవి అమ్మకమునకు కలవు. నెలకు 15 వేల నుండి 20 వేలు సంపాదించుకోవచ్చు. సంప్ర-9299457279/ 9849222839.

NT-195153

★Chartered Valuer : Jitender Associates wishes Happy New Year & Pongal to Our Customers, Friends & Well Wishers. We are panel Valuers-For Banks & H.F.L's. Cont: 9849297759.

NT-195153

★శ్రీశైలం హైవే ముచ్చర్ల ఫార్మా సిటీకి దగ్గర్లో గేటెడ్ కమ్యూనిటీలో 70% Bank Loanతో Plots కలవు. న్యూ ఇయర్ Offer 10% Discount కలదు. Ph: 9948446922.

NT-186362

★ అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. వ్యాపారం, విద్య, ఉద్యోగం, పెళ్లి, భార్యా భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959148144.

NT-186362

★ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కోయ పూజారి అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్య భర్తల మధ్య అనుమానాలు, ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, అన్ని సమస్యలకు శక్తి పూజలు చేయబడును. సెల్ : 9949243621.

NT-186362

APPROVED LAYOUT

L.P.No. : 01/LO/PLG/HMDA/2017
@ ADIBATLA - 6999/- Per Sq.yard
2 KM From ORR
and
DTCP Approved Layout
L.P.No. 5/2008/H
Near Green Industrial Zone
Regional Ring Road
100 Ft. Facing Road.
VIJAYAWADA HIGHWAY
80% Loan Facility Available
9100245785 7702313557

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్కీ నెంబర్ వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959896622.

NT-186362

★శివ మ్యారేజ్ బ్యూరో అన్నికులాల వారికి పెళ్ళి సంబంధం కుదుర్చబడును. సెల్ నెం. Ph: 7799440079.

NT: 186362

★1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట, 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులో లభించును, ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972.

NT-186362

★శ్రీ లక్ష్మీ బోర్ వెల్స్ $6^{1/2}$-2000 fts, 5''-900 fts, $4^{1/2}$-600fts, న్యూ లేటెస్ట్ హైపవరింగ్ డ్రిల్లింగ్, రిబోర్ ఫ్లషింగ్. ఫోన్: 7997830006/7997830007.

NT-186362

★మేడ్చల్ హైవే ఫేసింగ్ HMDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో Open Plots కలవు. సం|| 9959875653/ 8885444432.

NT-186362

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గాండ్ల తేలికుల అభ్యున్నతికి సహకరించండి


నూతనంగా ఎన్నికైన జిల్లా గాండ్ల తేలి కుల సంఘం కార్యవర్గం

ఎడపల్లి: రాష్ట్రంలోని గాండ్ల తేలి కులస్తుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇందల్‌వాయి కిషన్ అన్నారు. మండలంలోని అశోక్‌సాగర్‌లో గాండ్ల తేలి కుల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నికలు రాష్ట్ర అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గాండ్ల తేలి కుల అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు. గాండ్ల తేలి కులస్తులకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం తమ కులస్తుల విద్యార్థుల ఉన్నత చదువుల కోసం పలువురికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

జిల్లా కార్యవర్గం ఎన్నిక

గాండ్ల తేలి కుల సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా డి.జి. సాయన్న, ఉపాధ్యక్షుడిగా రవిశెట్టి సాయిలు (మంగళ్‌పాడ్) ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ (ముప్కాల్), కోశాధికారిగా గంగారాం (హున్సా), కార్యదర్శిగా ఆర్.మారుతి (రెంజల్), ప్రచార కార్యదర్శిగా లక్ష్మణ్ (సాలూర), అధికార ప్రతినిధిగా బునాది సాగర్ (అర్గుల్), గౌరవ అధ్యక్షుడిగా రాములు (నవీపేట్), యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఓం శంకర్, ఉపాధ్యక్షుడిగా కమలాకర్‌ను ఎన్నుకున్నారు.

వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

వర్ని: 2017వ సంవత్సరం చివరిరోజు మంచిపని చేయాలన్న ఆలోచనతో అపూర్వ ఫౌండేషన్ వారు స్థానిక చింతకుంట అనాథాశ్రమంలోని వృద్ధులకు ఆదివారం అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఇతరులకు సహాయ పడాలని కోరారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని 8వ, 9వవార్డులో అభివృద్ధి పనులకు ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్ భూమిపూజ చేశారు. 9వ వార్డులో 14వ ఆర్థిక నిధులు రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు, 8వ వార్డులో రూ.2లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్ మాట్లాడుతూ పట్టణంలో 14వ ఆర్థిక నిధులతో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. కౌన్సిలర్లు పూల నర్సయ్య, పోల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆట వస్తువులు, బూట్లు పంపిణీ


విద్యార్థులకు ఆటవస్తులువు, బూట్లు, టై బెల్టులు అందజేసిన దృశ్యం

నందిపేట్ : మండలంలోని చింరాజ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆదివారం ఆట వస్తువులు, బూట్లు, టై, బెల్టులు పంపిణీ చేశారు. సాయి హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సాయికుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు రూ.20 వేల విలువ చేసే క్యారం బోర్డు, వాలీబాల్ తదితర వస్తువులను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈవో లింగన్న మాట్లాడుతూ ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేయడం ఆదర్శనీయమని, విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో ప్రావీణ్యం పొందాలని సూచించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కిషన్, ప్రధాన కార్యదర్శి భూషణ్, మాజీ సర్పంచి విద్యాసాగర్, ఫౌండేషన్ సభ్యులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆర్మూర్ ఆధ్వర్యంలో శ్రమదానం

ఆర్మూర్ టౌన్ : స్వచ్ఛ ఆర్మూర్, స్వచ్ఛ భారత్ ఆధ్వర్యంలో పట్టణంలోని 8వ వార్డు పరిధి కమలానెహ్రూ కాలనీలో ఆదివారం శ్రమదానం నిర్వహించారు. స్వచ్ఛ ఆర్మూర్ కన్వీనర్ సుంకె శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేశారు. చెత్తా చెదారం పోగు చేసి దహనం చేశారు. కార్యక్రమంలో కుంట గంగామోహన్‌రెడ్డి, అబుల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరుపై ఆగ్రహం

పలువురికి షోకాజ్ నోటీసులు అందించాలని ఆదేశాలు


ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రశ్నిస్తున్న పీడీ వెంకటేశ్వర్లు

మోర్తాడ్: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉపాధిహామీ ప్రజావేదికలో ఫీల్డ్ అసిస్టెంట్లపై జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరికి జరిమానాలు విధించడంతో పాటు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు ఎండిపోతే వాటి స్థానంలో వేరే మొక్కలు నాటే విషయంలో నిర్లక్ష్యం వహించినందుకు పెనాల్టీ విధించారు. హరితహారం కార్యక్రమం విషయంలో నిర్లక్ష్యం వహించిన ధర్మోరా, దొన్కల్, దోన్‌పాల్, తాళ్లరాంపూర్ ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. మస్టర్ల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన మేట్‌లను తొలగించాలని సూచించారు. గ్రామాల్లో జరిగిన పనులను, ఉపాధి పనుల్లో, మస్టర్ల నిర్వహణలో జరిగిన పొరపాట్లను, హరితహారంపై జరిగిన నిర్లక్ష్యంపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు చదివి వినిపించారు. అనంతరం డీఆర్‌డీవో మాట్లాడుతూ... గ్రామాల్లో పనులు సక్రమంగా జరిగేందుకే శ్రమశక్తి సంఘాల పునర్నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ఇక ముందు ఉపాధి హామీ పనులు, మస్టర్ల నిర్వహణ విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా హరితహారం కార్యక్రమంపై నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లెడ చిన్నయ్య, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో నర్సయ్య, సర్పంచులు దుగ్గెన రాజేందర్, హన్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ జిల్లా జట్లు ఖరారు


ఎంపికైన రాష్ట్ర బాస్కెట్‌బాల్ జట్టు సభ్యులతో సంఘం బాధ్యులు

నిజామాబాద్ స్పోర్ట్స్: తెలంగాణ రాష్ట్ర బాస్కెట్‌బాల్ టోర్నీలో పాల్గొనే జిల్లా క్రీడాకారుల జాబితాను జిల్లా సంఘం బాధ్యులు ఖరారు చేశారు. ఇటీవల జిల్లా సంఘం ఆధ్వర్యంలో స్థానిక డీఎస్‌ఏ మినీ స్టేడియంలో జిల్లా సీనియర్ మహిళ, పురుషుల జట్ల ఎంపికల ప్రక్రియ జరిగింది. మహిళ, పురుషులకు వేరువేరుగా నిర్వహించిన రెండు రోజుల ఎంపిక ప్రక్రియ అనంతరం ఆదివారం తుది జాబితాను జిల్లా సంఘం కార్యదర్శి మామిడి రఘునందన్ రెడ్డి ఖరారు చేశారు. ఎంపికైన జిల్లా జట్లు ఖమ్మం జిల్లాలో ఈ నెల 2 నుంచి 4 వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో ప్రాతినిధ్యం వహించనున్నారు. జిల్లాస్థాయి ఎంపికల్లో కనబర్చిన ప్రతిభ నైపుణ్యతలను అదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలోనూ కొనసాగించి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్ బొబ్బిలి నరేశ్‌రావు, కన్నెగల శ్రీనివాస్, పులిమెంటి బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

జట్టు సభ్యుల వివరాలు....

పురుషుల విభాగంలో...

టి. శరత్‌రెడ్డి, జె. నిఖిల్, సీహెచ్. దయాకర్, టి. రాకేశ్, ప్రీతమ్ బెన్నా, ఎం. ఉదయ్ కిరణ్, సృజన్, ఎం. సంప్రీత్, దివాకర్, అరుణ్‌కుమార్, పవన్, రేవంత్ గౌడ్, స్టాండ్‌బైలుగా ఉపేంద్ర, అహ్మద్ ఎంపికయ్యారు. కోచ్ కం మేనేజర్‌గా బొబ్బిలి నరేశ్‌రావు వ్యవహరించనున్నారు.

మహిళా విభాగంలో...

జి. నూతనం, పి. అక్షిత, జి. కావ్య, జి. శ్రీవిద్య, జి. ఆర్య, సీహెచ్. రిక్కిరెడ్డి, నందిని, టి. సంకీర్తన, అవనిక, జి. నిషిత, సబీరా ఫరీన్, జి. రక్షిత, కోచ్‌గా చామకూర బాగారెడ్డి, మేనేజర్‌గా పులిమెంటి బెనర్జీ వ్యవహరించనున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా సెపక్ తక్రా జట్లు ఖరారు


ఎంపికైన జిల్లా జట్టు సభ్యులతో సంఘం బాధ్యులు

నిజామాబాద్ స్పోర్ట్స్: తెలంగాణ రాష్ట్రస్థాయి సెపక్ తక్రా టోర్నీకి జిల్లా జట్లు ఖరారయ్యాయి. జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక డీఎస్‌ఏ మినీ స్టేడియంలో జిల్లా జట్ల ఎంపిక ప్రక్రియ జరిగింది. సంఘం అధ్యక్షుడు కేశవేణు అధ్యక్షతన నిర్వహించిన ఈ ఎంపికల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. సీనియర్ విభాగంలో మహిళలు, పురుషుల జట్లకు వేరువేరుగా ఎంపికలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. పురుషుల విభాగంలో శ్రీకాంత్, బి. ఉదయ్ కుమార్, విశాల్, రాజు, నవీన్, స్టాండ్‌బైలుగా అభినవ్‌రెడ్డి, మహిళా విభాగంలో సీహెచ్. సాయిశ్రీ, జె.సోని, ఎం. అనూష, రిక్కిరెడ్డి, జాన్సీ, స్టాండ్‌బైలుగా అవనిక ఎంపికయ్యారు. వీరిని మంచిర్యాల జిల్లాలోని రాంపూర్‌లో ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ సెపక్ తక్రా టోర్నీకి పంపనున్నారు. సంఘం బాధ్యులు గాదారి సంజీవ్‌రెడ్డి, చామకూర భాగారెడ్డి ఎంపికల నిర్ణేతలుగా వ్యవహరించారు.

గోదావరి నదికి దారేది?


సూచికలు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతం

రెంజల్ : రెంజల్ మండలం కందకుర్తి గ్రామ సమీపంలో పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోన్న త్రివేణి సంగమ క్షేత్రం గోదావరి నదికి వెళ్లేందుకు ప్రధానరోడ్డు వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. ప్రధాన రోడ్డు వరకు వచ్చిన భక్తులు గోదావరినదికి వెళ్లేందుకు దారి తెలియక గ్రామంలోకి, మహారాష్ట్రకు సరిహద్దు వరకు వెళ్లి వెనుదిరిగి వస్తున్నారు. ఈ సమస్య నిత్యం ఎదురవుతూనే ఉంది. సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని భక్తులు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్రివేణి సంగమానికి చుట్టుపక్కల గ్రామాల వారే కాకుండా మహారాష్ట్ర నుంచి సైతం భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఇంత ప్రాముఖ్యత ఉన్న గోదావరి నదికి వెళ్లే మార్గంలో కనీసం సూచిక బోర్డు లేకపోవడంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని కందకుర్తి గ్రామం మూల మలుపు వద్ద, గ్రామంలో సైతం భక్తులు అయోమయానికి గురికాకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.



ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

మాక్లూర్ : మండల కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేసిన ఎంపీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చిత్రపటాలకు జడ్పీటీసీ లత, డీసీసీబీ డైరెక్టర్ పీర్‌సింగ్‌నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బంజారా భవన్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ రూ.50 లక్షలు మంజూరు చేశారని, ఇందుకోసం ఎంపీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఎంతో సహకరించారని సంతోషం వ్యక్తం చేశారు. మండలంలో బంజారాల అభ్యున్నతికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే గతంలో ఎంపీ కవిత నిధుల నుంచి 18 గ్రామాల్లో సేవాలాల్ మహరాజ్ ఆలయాల నిర్మాణానికి రూ. లక్ష చొప్పున రూ. 18లక్షలు మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బంజారాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాస్త ప్రభాకర్, ఎంపీటీసీ హైమద్, కమ్మరి గోపాల్, రాజ్‌మల్లయ్య, బంజారా నాయకులు గణపతినాయక్, కిషన్ లాల్, రాయిసింగ్, చందర్‌నాయక్, రవినాయక్, పీర్సింగ్‌నాయక్, జోర్యా పాల్గొన్నారు.

కొత్త ఏడాదిలో మరింత మేలు జరగాలి

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పోచారం, ఎంపీ కవిత





నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి: జిల్లా ప్రజలకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, ఎంపీ కల్వకుంట్ల కవిత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వీరితో పాటు పలువురు జిల్లా ప్రముఖులు శుభాకాంక్షలను తెలిపారు. కొత్త సంవత్సరం మరిన్ని కొత్త విజయాలను చేకూర్చాలని ఎంపీ కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు. ఎన్నో ఆనందాలను మీ జీవితాల్లో నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, జిల్లా ప్రజలు అందరూ కులమతాలకు అతీతంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని మంత్రి పోచారం, ఎంపీ కవిత పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో ప్రజలకు సుఖ సంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. తెలంగాణ వ్యవసాయ రంగానికి మైలురాయి అని, దేశంలోనే మొదటి సారిగా మన రాష్ట్ర రైతులకు ముందస్తు పెట్టుబడిగా ఎకరాకు రూ. 4వేలు ప్రభుత్వం ప్రకటించిందని ఈ 2017లోనే అని అన్నారు. 1932లో నిజాం హయాంలో జరిపిన భూకమతాల సరిహద్దుల గుర్తింపు చేపట్టారని, తిరిగి 86 ఏళ్లకు ప్రస్తుతం మళ్లీ ఆ స్థాయిలో సీఎం కేసీఆర్ భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ఈ 2017లోనని గుర్తుచేశారు. ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన రుణమాఫీ పూర్తయింది, దేవుని దయతో 2017లో నిజాంసాగర్ నిండి లక్షలాది మంది రైతుల మోములో చిరునవ్వు నింపి, రూ. 1200 కోట్ల పంట దిగుబడులు రానున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రాణం నీరు. రాష్ట్ర వ్యవసాయ రంగానికి గుండె వంటి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని అనుమతులు వచ్చాయని, 2018 నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటితో నిజాంసాగర్ ఆయకట్టులోని 2.10లక్షల ఎకరాల ఆయకట్టుకు ఏటా రెండు పంటలకు నీరందిస్తూ, ఉభయ జిల్లాలో బీడు భూములను సస్యశ్యామలం చేస్తామన్నారు. తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవన పథకానికి శ్రీకారం చుట్టింది ఈ సంవత్సరంలో అని, వీటితో పాటు ఎన్నో విజయాలను అందించిన 2017కు ఘనంగా వీడ్కోలు పలుకుతూ, మరెన్నో విజయాలను అందుకోవడానికి 2018కి స్వాగతం పలుకుతున్నామని పేర్కొన్నారు. దార్శనికుడైన సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా, జిల్లా అభివృద్ధికి చేస్తామని మంత్రి పోచారం, ఎంపీ కవితలు తెలిపారు. మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో తెలంగాణ ప్రజలకు మంచి జరగాలని, వర్షాలు బాగా కురిసి, రైతాంగానికి మేలు జరుగాలని ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ తనపై నమ్మకంతో అప్పజెప్పిన మిషన్ భగీరథ పనులు అధికారుల సమన్వయం, ప్రజల సహకారంతో గడువులోగా పూర్తిచేస్తామన్నారు. ఆడబిడ్డ కష్టాలు తీర్చే విధంగా ప్రతి ఇంటికీ నల్లా ద్వారా సురక్షిత మంచి నీరు అందిస్తామని తెలిపారు. జడ్పీచైర్మన్ దఫేదార్ రాజు, నగర మేయర్ ఆకుల సుజాత, ఎమ్మెల్సీలు వీజీగౌడ్, రాజేశ్వర్‌రావు, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అమీర్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, సీపీ కార్తికేయ శర్మ, నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కులాచారి దివ్యదినేశ్, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ సుమన జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.



కేకులు కొనేందుకు వచ్చిన వారితో సందడిగా మారిన బేకరీలు..



ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌కు కొనుగోలు కోసం వచ్చిన జనం



సిద్ధంగా ఉంచిన మాంస పదార్థాలు



పుష్పగుచ్ఛాలు కొనుగోలు చేస్తున్న దృశ్యం





కేకులు ఇంటికి తీసుకెళ్తున్న ఓ కుటుంబం

నగరంలో 'వీడ్కోలు' సందడి

గత ఏడాది మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ 2017కు నగరవాసులు ఘనంగా వీడ్కోలు చేప్పి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి దాటేవరకు నగరం సందడిగా నెలకొంది. చిన్నా పెద్ద తేడా లేకుండా హంగామా చేశారు. మద్యం దుకాణాలు, బేకరీలు, స్వీట్ షాపులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల వద్ద రద్దీ కనిపించింది. అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పకున్నారు. యువత కేరింతలతో నగర వీధుల్లో బైక్‌లపై తిరుగుతూ సందడి చేశారు.



ఓ దుకాణం వద్ద పూలతో అలంకరణ



నగరంలోని ఓ వైన్స్ వద్ద వినియోగదారులు..



మిఠాయిలు కొంటున్న దృశ్యం..



కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు